దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747


# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176
epaper : https://varthaprabha.com
సమగ్ర వార్తా దినపత్రిక
విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ


నందన్ ఎలక్ట్రానిక్స్
సెల్ నెం. 9949010118
డీలర్స్ ఇన్ : సెక్యూరిటీ సిస్టం, సీసీ కామెరాస్, బయోమెట్రిక్ అండ్ ఫైర్ సేఫ్టీ
UNICAM SYSTEMS · CP PLUS enhancing vision · Panasonic · HIKVISION
Opp. Water Tank, Durga Nagar Junction, Mailrdevpally, Hyderabad-05


| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 202 | ది. 17-10-2025 | శుక్రవారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 202 | Date : 17-10-2025 | Friday | Pages : 8 | Rs.1/- |


# స్వర్ణాంధ్రతోనే వికసిత్ భారత్ లక్ష్యం సాకారం

## కర్నూలులో సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ బహిరంగ సభలో ప్రధాని నరేంద్ర మోదీ

## ఏపీలో రూ.13,429 కోట్ల ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టిన ప్రధాని

- గూగుల్ రాకతో ప్రపంచమంతా ఏపీ వైపు చూస్తోంది.
- ఆత్మనిర్భర్ భారత్ కు సరికొత్త శక్తిగా ఏపీ
- చంద్రబాబు, పవన్ కళ్యాణ్ నాయకత్వంలోనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి
- నారా లోకేష్ సారధ్యంలో పండుగలా జీఎస్టీ సంస్కరణల ప్రచారం




**కర్నూలు,అక్టోబరు 16 (వార్తాప్రభ) :** వికసిత్ ఏపీతోనే వికసిత్ భారత్ లక్ష్యం సాకారం అవుతుందని ప్రధాని నరేంద్రమోదీ వ్యాఖ్యానించారు. స్థానిక ఉత్పత్తులను ప్రోత్సహించినప్పుడే జీఎస్టీ సంస్కరణలకు సార్థకత చేకూరుతుందని స్పష్టం చేశారు. వికసిత్ భారత్, ఆత్మనిర్భర్ భారత్ వంటివి సాకారం కావడంలో ఏపీ కీలక పాత్ర పోషిస్తుందని ప్రధాని స్పష్టం చేశారు. ఏపీ యువత ఎంతో చైతన్య కలిగిన వారని... సీఎం చంద్రబాబు, డెప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వంటి వారి నేతృత్వంలో ఏపీ అభివృద్ధి పథంలో వెళ్తోందని... కేంద్రం కూడా పూర్తిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సహకరిస్తుందని ప్రధాని చెప్పారు. సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ బహిరంగ సభ గురువారం నన్నూరు చెక్ పోస్ట్ సమీపంలో జరిగింది. శ్రీశైలంలో మల్లిఖార్జున స్వామి వారిని, భ్రమరాంబ అమ్మవారిని దర్శించుకున్న అనంతరం అనంతరం ప్రధాని కర్నూలు చేరుకున్నారు. కర్నూలులో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ జీఎస్టీ బచత్ ఉత్సవ్ పై ఏర్పాటు చేసిన బహిరంగ సభా వేదికకు చేరుకున్న ప్రధానికి మంత్రులు, ఉమ్మడి కర్నూలు జిల్లా ప్రజా ప్రతినిధులు స్వాగతం పలికారు. హెలీప్యాడ్ నుంచి సభా ప్రాంగణం వరకు ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, డెప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఓపెన్ టాప్ జీపులో ప్రజలకు అభివాదం చేస్తూ వేదికపైకి చేరుకున్నారు. ఓపెన్ టాప్ జీపులో ర్యాలీగా వచ్చిన ముగ్గురు నేతలకు భారత్ మాతాకీ జై అంటూ మువ్వెన్నల జెండాలతో ప్రజలు స్వాగతం పలికారు. బహిరంగ సభలో జీఎస్టీ సంస్కరణలపై ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడుతూ..."ఆంధ్రప్రదేశ్ శాస్త్రసాంకేతికంగా అభివృద్ధి చెందిన ప్రాంతం, యువత ఎంతో చైతన్యవంతులు. ఏపీలో విజన్ ఉన్న చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లాంటి నేతలు ఉన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారం కూడా ఉంది. గత 16 నెలల్లో డబుల్ ఇంజన్ సర్కారు వల్ల ఏపీలో ప్రగతి వేగంగా జరుగుతోంది. ఢిల్లీ, అమరావతిలు రెండూ అభివృద్ధి దిశగా వేగంగా ముందుకు వెళు_న్నాయి. దేశ ఆర్థిక విప్లవానికి ఆంధ్రప్రదేశ్ ఓ కీలక ప్రాంతంగా ఉంది. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రం వేగంగా అభివృద్ధి దిశగా నడుస్తోంది. భారత్ దేశంతో పాటు ఆంధ్రప్రదేశ్ ప్రగతి వేగాన్ని ప్రపంచం గమనిస్తోంది. గూగుల్ లాంటి ఐటీ దిగ్గజం ఏపీలో అతిపెద్ద పెట్టుబడిని ప్రకటించింది. దేశపు తొలి అతిపెద్ద ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కేంద్రం విశాఖలో ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. అమెరికా వెలుపల భారీ పెట్టుబడితో ఏపీలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ హబ్ పెడుతున్నట్టు గూగుల్ సీఈఓ నాతో చెప్పారు. డేటా సెంటర్, ఫైబర్ ఆప్టిక్ నెట్‌వర్క్ లాంటి అత్యాధునిక మౌలిక సదుపాయాలు ఈ కేంద్రంలో ఏర్పాటు కాబోతున్నాయి. ప్రపంచ దేశాలను కలుపుతూ వేయనున్న సబ్ సీ కేబుల్ ద్వారా తూర్పు తీరం బలోపేతం అవుతుంది. విశాఖలో ఏర్పాటు కానున్న కనెక్టివిటీ హబ్ భారత్ కే కాదు ప్రపంచానికి సేవలందిస్తుంది. ఈ విషయంలో సీఎం చంద్రబాబు విజన్ ను అభినందిస్తున్నాను. 21వ శతాబ్దపు మాన్యుఫాక్చరింగ్ కేంద్రంగా ప్రపంచ దేశాలు భారత్ వైపు చూస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం భారత్ ఉత్పత్తి కేంద్రంగా రూపు దిద్దుకుంటోంది. ఆత్మనిర్భర్ భారత్ లో ఏపీ కీలకంగా మారింది." అని ప్రధాని అన్నారు.







**ఆంధ్ర ప్రదేశ్ ప్రగతిని కాంగ్రెస్ నాశనం చేసింది..** "కాంగ్రెస్ ప్రభుత్వాలు ఆంధ్రప్రదేశ్ ప్రగతిని నాశనం చేశాయి. ఎన్డీఏ ప్రభుత్వ హయాంలో ఏపీ ప్రగతి ద్వారాలు తెరుచుకుని వేగంగా అభివృద్ధి వైపు అడుగులు వేస్తోంది. దేశ ప్రగతికి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చాలా కీలకం. రాయలసీమ అభివృద్ధితోనే ఏపీ అభివృద్ధి ఉంది. కర్నూలులో ప్రారంభించిన ప్రాజెక్టులు రాయలసీమ ప్రాంత ప్రగతికి సరికొత్త ద్వారాలు తెరుస్తాయి. పారిశ్రామిక అభివృద్ధి వేగంగా జరుగుతుంది. ఏపీ వేగవంతమైన అభివృద్ధి కోసం కొప్పర్తి - ఒర్వకల్ పారిశ్రామిక నోడ్ల ద్వారా వచ్చే పెట్టుబడులతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. రాయలసీమలోని ప్రతి జిల్లాలోనూ ఉద్యోగ అవకాశాలు మెరుగవుతాయి. ఆత్మనిర్భర్ భారత్ కు సరికొత్త శక్తిగా ఏపీ తయారవుతోంది. కృష్ణా జిల్లా నిమ్మకూరులో రక్షణ రంగానికి చెందిన నైట్ విజన్ గాగుల్స్, క్షిపణుల సెన్సార్లు, డ్రోన్ గార్డులను తయారు చేసే సంస్థ ఏర్పాటు కావడం ముదావహం. రక్షణ

# మోదీ విజయం భారత్ విజయం... అదే మన విజయం

## ప్రధాని మోదీతో కలిసి శ్రీశైల మహాక్షేత్రాన్ని దర్శించుకున్న ముఖ్యమంత్రి

## సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్స్ బహిరంగ సభలో సీఎం చంద్రబాబు

### రూ.13,429 కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేసిన ప్రధాని మోదీ

- 21వ శతాబ్దం నరేంద్ర మోదీదే
- కేంద్ర సహకారంతో రాష్ట్రానికి అత్యధిక పెట్టుబడులు
- జీఎస్టీ 2.0తో ప్రజలకు పొదుపూ-భరోసా
- త్వరలో రాయలసీమకు హైకోర్టు బెంచ్
- బీహార్ లో ఎన్డీఏ విజయం సాధిస్తుందని విశ్వాసం వ్యక్తం చేసిన సీఎం



**కర్నూలు,అక్టోబరు 16 (వార్తాప్రభ) :** కేంద్రంలో రాష్ట్రంలోని ఎన్డీఏ డబుల్ ఇంజన్ సర్కార్ తో ఆంధ్రప్రదేశ్ కు రెట్టింపు ప్రయోజనాలు దక్కుతున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ప్రధాని మోదీ సహకారంతో రాష్ట్రానికి అత్యధిక పెట్టుబడులు వస్తున్నాయని సీఎం అన్నారు. గురువారం కర్నూలులో ఏర్పాటు చేసిన సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్, బచత్ ఉత్సవ్ బహిరంగ సభలో సీఎం ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. జీఎస్టీ 2.0 సంస్కరణలతో దేశ ప్రగతి వేగాన్ని పెంచటంలో ప్రధాని మోదీ కీలక నిర్ణయం తీసుకున్నారని సీఎం ప్రశంసించారు. ముఖ్యమంత్రిగా.. ప్రధానిగా 25 ఏళ్ల ప్రజాసేవ ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న ప్రధాని మోదీకి ముఖ్యమంత్రి శుభాకాంక్షలు తెలియచేశారు. అత్యంత అంకిత భావంతో దేశానికి సేవలు అందిస్తున్న మోదీ ఓ విశిష్టనేత అని కొనియాడారు. సరైన సమయంలో సరైన చోట సరైన నేతగా ప్రధాని స్థానంలో మోదీ ఉన్నారని.. ఆయన 21 వ శతాబ్దపు నేత అని సీఎం వ్యాఖ్యానించారు. ఎలాంటి విరామం లేకుండా ప్రజల సేవలోనే ఆయన అంకితమై ఉన్నారని.. తాను చూసిన ప్రధానుల్లో మోదీ అత్యంత ప్రగతిశీల నేత అని అన్నారు. దేశ అభివృద్ధి కోసం ఆయన కీలకమైన సంస్కరణలు తీసుకువచ్చారని తద్వారా ప్రపంచవ్యాప్తంగా భారత్ అగ్రస్థానానికి చేరుకుంటోందని అన్నారు. 11 ఏళ్ల క్రితం 11వ స్థానంలో ఉన్న భారతదేశం ప్రధాని మోదీ సంకల్పంతో ఇప్పుడు 4వ స్థానానికి చేరిందని... వికసిత్ భారత్ లక్ష్యంలో భాగంగా 2047కు దేశం సూపర్ పవర్ గా మారుతుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఆపరేషన్ సింధూర్ ద్వారా సైనిక పరంగా భారతదేశ సత్తాను ప్రపంచానికి చాటేలా చేశారని ముఖ్యమంత్రి అన్నారు.

**జీఎస్టీ సంస్కరణలతో ప్రజలందరికీ లాభమే..** ఒకే దేశం %-% ఒకే పన్ను %-% ఒకే మార్కెట్ నినాదంతో వచ్చిన జీఎస్టీ పన్ను విధానంలో ప్రస్తుత సంస్కరణల వల్ల 99 శాతం వస్తువులు సున్నా నుంచి 5 శాతం పన్ను పరిధిలోకి వచ్చాయని.. తద్వారా అన్ని వస్తువుల ధరలు తగ్గాయని సీఎం అన్నారు. జీఎస్టీ 2.0తో పన్నులు తగ్గి పేదలు, మధ్యతరగతికి గణనీయంగా ఉపశమనం కలిగిందని అటు వ్యాపారులు, ఎంఎస్ఎంఈ వర్గాలకూ ప్రయోజనం చేకూరుతోందని స్పష్టం చేశారు. విద్యార్థులు, రైతులు, చిరుద్యోగులు, చిరు వ్యాపారులు, వృద్ధులు, కూలీలు, కార్మికులు ఇలా అన్ని వర్గాలకు లబ్ధి కలిగించేలా సంస్కరణలు ఉన్నాయని సీఎం పేర్కొన్నారు. జీఎస్టీ తగ్గింపుతో ప్రతీ కుటుంబానికీ రూ.15 వేల వరకూ ఆదా అవుతుందని స్పష్టం చేశారు. దసరా నుంచి దీపావళి వరకూ జీఎస్టీ సంస్కరణల్ని పండుగలా నిర్వహిస్తున్నామని వెల్లడించారు. రాష్ట్రంలో ఇప్పటి వరకూ 98 వేల ఈవెంట్లు నిర్వహించి అవగాహన కల్పిస్తున్నట్టు వివరించారు. జీఎస్టీ బచత్ ఉత్సవ్ కాస్తా ఇవాళ భరోసా ఉత్సవ్ గా మారిందని చంద్రబాబు అన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ తో రాష్ట్రానికి డబుల్ ప్రయోజనాలు కలుగుతున్నాయని సీఎం అభిప్రాయం వ్యక్తం చేశారు. సూపర్ సిక్స్ పథకాలు, సూపర్ జీఎస్టీతో ప్రజలకు సూపర్ గా పొదుపు జరిగిందని సీఎం అన్నారు.

**స్వదేశీ మంత్రమే బ్రహ్మాస్త్రం..** ప్రపంచ మార్కెట్లను ప్రభావితం చేస్తున్న టారిఫ్ లను ఎదుర్కొనేందుకు ప్రధాని మోదీ ఇచ్చిన స్వదేశీ పిలుపే తారకమంత్రం అవుతుందని సీఎం అన్నారు. ఈ స్వదేశీ పిలుపును అందిపుచ్చుకుని సెమీ కండక్టర్ల నుంచి శాటిలైట్ల వరకూ చిప్ ల నుంచి షిప్పుల వరకూ ఏపీలోనే ఉత్పత్తి చేసేలా కార్యాచరణ చేపట్టామని అన్నారు. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా మెగా డీఎస్సీ, పీఎం కిసాన్-అన్నదాత సుఖీభవ, స్త్రీశక్తి, తల్లికి వందనం, దీపం-2.0, పెన్షన్ల పంపిణీ, వంటి సంక్షేమ పథకాలను కేంద్ర సహకారంతోనే సూపర్ హిట్ చేశామని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. రాష్ట్రానికి 16 నెలలుగా ప్రధాని మోదీ అందిస్తున్న సాయాన్ని మరువలేం అన్నారు. కేంద్రం సహకారంతో అమరావతిని నిలబెట్టామని, పోలవరాన్ని గాడిన పెట్టామని, విశాఖ ఉక్కును బలోపేతం చేశామన్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ అత్యధిక పెట్టుబడులు సాధిస్తోందని విశాఖలో ఆర్సెల్లార్ మిట్టల్, 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో గూగుల్ ఏఐ డేటా హబ్ వస్తోందని, నెల్లూరులో భారత్ పెట్రోలియం కార్పోరేషన్ రిఫైనరీ వస్తోందని ముఖ్యమంత్రి అన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి పాలనలోనే జూబ్లీ హిల్స్ కు మహర్దశ

- బీ.ఆర్ ఎస్., బీజేపీ నీ నమ్మితే నట్టేట మునిగినట్లే
- ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నీ గెలిపించాలి...మంత్రి తుమ్మల




**హైదరాబాద్,అక్టోబరు 16 (వార్తాప్రభ) :** బీ.ఆర్.ఎస్...బీజేపీ పార్టీలను నమ్మితే నట్టేట మునిగినట్లేనని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. గురువారం నాడు జూబ్లీహిల్స్ నియోజకవర్గం లోని సోమజిగూడ డివిజన్ పరిధిలో శ్రీనగర్ కాలనీలో గల శాలివాహన కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించిన బూత్ స్థాయి సమావేశంలో రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ జూబ్లీ హిల్స్ ఓటర్లు చారిత్రక తీర్పు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోనే జూబ్లీ హిల్స్ కు మహర్దశ పట్టనుందని మంత్రి తుమ్మల వెల్లడించారు. గత పదేళ్లుగా జూబ్లీహిల్స్ ప్రాంతం అభివృద్ధి దిశగా ఏ మార్పు చూడలేదనీ కానీ ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి ఇంకా ప్రజల సమస్యలు ఏమైనా ఉంటే స్థానిక నాయకత్వం ద్వారా మా దృష్టికి తీసుకురావాలన్నారు. ప్రతీ ఒక్క కాంగ్రెస్ కార్యకర్త పట్టుదలతో పనిచేసి పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ని అధిక మెజారిటీతో గెలిపించాలి. మీ అందరి ఆశీర్వాదంతో నవీన్ యాదవ్ అసెంబ్లీలో అడుగుపెట్టబోతున్నారు.

# ప్రధాని మోదీ ఓ నిజమైన కర్మయోగి

### -ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



**కర్నూలు,అక్టోబరు 16 (వార్తాప్రభ) :** దేశ సేవే పరమావధిగా ప్రజలకు సేవ చేస్తున్న ప్రధాని మోదీ ఓ నిజమైన కర్మయోగి ఆయన కేవలం ప్రభుత్వాన్ని మాత్రమే కాదు రెండు మూడు తరాల ప్రజలకు దిశా నిర్దేశం చేస్తున్నారు ఆత్మనిర్భర్ భారత్ ద్వారా ప్రపంచ పటంలో దేశాన్ని నిలబెడుతున్నారు గూగుల్ లాంటి అతిపెద్ద ప్రాజెక్టులు దేశానికి ప్రత్యేకించి ఆంధ్రప్రదేశ్ కు వచ్చాయి జీఎస్టీ 2.0 సంస్కరణలతో పేదలు, సామాన్యులకు పెద్ద ఎత్తున ప్రయోజనం కలుగుతోంది జీవిత, ఆరోగ్య భీమా సహా నిత్యావసర వస్తువుల ధరలు తగ్గటం వల్ల ప్రజలు ఆదా చేసుకోగలుగుతారు కూటమి ప్రభుత్వం కనీసం 15 ఏళ్ల పాటు అధికారంలో ఉండాలి. పెట్టుబడులు పరిశ్రమల నమ్మకాన్ని సడలించకుండా అంతా కలిసే ఉండి స్థిరమైన ప్రభుత్వాన్ని కొనసాగిస్తాం.

దేవదాయ ధర్మదాయ శాఖ
**శ్రీ భీమేశ్వరస్వామివారి దేవస్థానము, బంటుమిల్లి రోడ్, గుడివాడ**
**షాపుల టెండరు కం బహిరంగ వేలం పాట ప్రకటన**

కృష్ణాజిల్లా, గుడివాడ పట్టణం, బంటుమిల్లి రోడ్‌లో వేంచేసియున్న శ్రీ భీమేశ్వర స్వామివారి దేవస్థానంనకు చెందిన ఈ దిగువ షెడ్యూలు నందు గల షాపులు అద్దె లైసెన్సు హక్కునకు స్వాధీనపరచిన కాలం నుండి 3 సం॥ల కాలపరిమితికి ది. 13-10-2025 సోమవారం సాయంత్రం 3:00 గంటలకు శ్రీ స్వామివారి దేవస్థానం వద్ద శ్రీ తనిఖీదారు గారు మరియు దేవదాయశాఖ, గుడివాడ వారి సమక్షంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి గారిచే లీజు పాటకు బహిరంగ వేలం పాట నిర్వహించబడును. కావున ఆసక్తి కలవారు ఈ వేలం పాటలో పాల్గొనవచ్చును.

| వ.నెం. | షాపు నెం. | విస్తీర్ణం | షాపుకు ధరావతు | కాలపరిమితి |
|---|---|---|---|---|
| 1 | 7/146 | 12 X 8 | 10,000/- | ది. 01-9-2025 నుండి ది. 31-8-2028 అనగా 3 సంవత్సరములకు |

**కొన్ని ముఖ్యమైన షరతులు**

1. ఈ బహిరంగ వేలం పాట దేవదాయ ధర్మదాయ శాఖ అధికారుల మంజూరు ఉత్తర్వులకు లోబడి సంస్థ కార్యనిర్వహణాధికారిచే జరుగుచున్నది.
2. ఈ వేలంపాటలో పాల్గొనుటకు దేవస్థానమునకు బకాయిలు ఉన్నవారు గాని లేదా లావాదేవీలు ఉన్నవారు గాని పాటలో పాల్గొనరాదు.
3. హెచ్చుపాటదారుడు స్వయముగా వ్యాపారం చేసుకొనవలెను. ఎవరికి సబ్‌లీజు గాని, వేరొకరికి బదలాయించుట గాని చేయరాదు.
4. హెచ్చు పాటదారుడు షాపునందు చట్టవ్యతిరేకమైన మత్తు పదార్థములు గాని, పానీయములు గాని విక్రయించరాదు. మరియు మతపరమైన కార్యక్రమములు చేయరాదు.
5. పాటదారుడు ధరావతుతోపాటు 1 లక్ష విలువగల సాల్వెన్స్ సర్టిఫికెట్ ఇవ్వవలెను.
6. హెచ్చుపాటదారుడు ప్రథమ ధరావత్తుగాక 6 నెలలు అద్దె డిపాజిట్ వెంటనే చెల్లించి తగు రశీదు పొందవలెను. అట్లు చెల్లించని యెడల పాట హక్కును రద్దుపరచి ధరావతుగా చెల్లించిన సొమ్మును అపరాధము క్రింద దేవస్థానమునకు జమచేసి సదరు షాపులను మరల బహిరంగవేలం నిర్వహించబడును. సదరు 6 నెలలు అద్దె కాలపరిమితులు ముగిసిన పిదప ఖాళీ చేయునపుడు తిరిగి యిచ్చు నిర్ణయం. దీనికి వడ్డీ ఇవ్వబడదు.
7. సదరు బహిరంగవేలం పాటకు ముందుగా ప్రతి పాటదారుడు షాపులను వివరముగా చూసుకొని పాల్గొనవలయును. తదుపరి ఎటువంటి తగాదాలు చేయరాదు.
8. ఇతర వివరములకు దేవస్థానం ఆఫీసు పనిచేయు దినములలో సంప్రదించవలెను.

ఇట్లు
సం. కె.వి. గోపాలరావు
కార్యనిర్వహణాధికారి

గుడివాడ
ది. 5-10-2025

దేవదాయ ధర్మదాయ శాఖ
**శ్రీ దేవరకొండ నాగన్నగారి సత్రం, బంటుమిల్లి రోడ్, గుడివాడ**
**షాపుల టెండరు కం బహిరంగ వేలం పాట ప్రకటన**

కృష్ణాజిల్లా, గుడివాడ పట్టణం, బంటుమిల్లి రోడ్‌లో గల శ్రీ దేవరకొండ నాగన్న గారి సత్రంనకు చెందిన ఈ దిగువ షెడ్యూలు నందు గల షాపులు అద్దె లైసెన్సు హక్కునకు స్వాధీనపరచిన కాలం నుండి 3 సం॥ల కాలపరిమితికి ది. 13-10-2025 సోమవారం సాయంత్రం 3:30 గంటలకు సత్రం కార్యాలయంనందు శ్రీ తనిఖీదారు గారు మరియు దేవదాయశాఖ, గుడివాడ వారి సమక్షంలో సత్రం కార్యనిర్వహణాధికారి గారిచే లీజు పాటకు బహిరంగ వేలం పాట నిర్వహించబడును. కావున ఆసక్తి కలవారు ఈ వేలం పాటలో పాల్గొనవచ్చును.

| వ.నెం. | షాపు నెం. | విస్తీర్ణం | షాపుకు ధరావతు | కాలపరిమితి |
|---|---|---|---|---|
| 1 | 7/120-3 | 12 X 6 | 10,000/- | ది. 01-10-2025 నుండి ది. 31-9-2028 అనగా 3 సంవత్సరములకు |

**కొన్ని ముఖ్యమైన షరతులు**

1. ఈ బహిరంగ వేలం పాట దేవదాయ ధర్మదాయ శాఖ అధికారుల మంజూరు ఉత్తర్వులకు లోబడి సంస్థ కార్యనిర్వహణాధికారిచే జరుగుచున్నది.
2. ఈ వేలంపాటలో పాల్గొనుటకు సత్రమునకు బకాయిలు ఉన్నవారు గాని లేదా లావాదేవీలు ఉన్నవారు గాని పాటలో పాల్గొనరాదు.
3. హెచ్చుపాటదారుడు స్వయముగా వ్యాపారం చేసుకొనవలెను. ఎవరికి సబ్‌లీజు గాని, వేరొకరికి బదలాయించుట గాని చేయరాదు.
4. హెచ్చు పాటదారుడు షాపునందు చట్టవ్యతిరేకమైన మత్తు పదార్థములు గాని, పానీయములు గాని విక్రయించరాదు. మరియు మతపరమైన కార్యక్రమములు చేయరాదు.
5. పాటదారుడు ధరావతుతోపాటు 1 లక్ష విలువగల సాల్వెన్స్ సర్టిఫికెట్ ఇవ్వవలెను.
6. హెచ్చుపాటదారుడు ప్రథమ ధరావత్తుగాక 6 నెలలు అద్దె డిపాజిట్ వెంటనే చెల్లించి తగు రశీదు పొందవలెను. అట్లు చెల్లించని యెడల పాట హక్కును రద్దుపరచి ధరావతుగా చెల్లించిన సొమ్మును అపరాధము క్రింద దేవస్థానమునకు జమచేసి సదరు షాపులను మరల బహిరంగవేలం నిర్వహించబడును. సదరు 6 నెలలు అద్దె కాలపరిమితులు ముగిసిన పిదప ఖాళీ చేయునపుడు తిరిగి యిచ్చు నిర్ణయం. దీనికి వడ్డీ ఇవ్వబడదు.
7. సదరు బహిరంగవేలం పాటకు ముందుగా ప్రతి పాటదారుడు షాపులను వివరముగా చూసుకొని పాల్గొనవలయును. తదుపరి ఎటువంటి తగాదాలు చేయరాదు.
8. ఇతర వివరములకు సత్రం ఆఫీసు పనిచేయు దినములలో సంప్రదించవలెను.

ఇట్లు
సం. కె.వి. గోపాలరావు
కార్యనిర్వహణాధికారి

గుడివాడ
ది. 5-10-2025

# 18న జరిగే రాష్ట్ర బంద్ సెగ ఢిల్లీకి తాకాలి: ఆర్ కృష్ణయ్య

- రాష్ట్ర బంద్ ఆరంభం మాత్రమే: జాజుల శ్రీనివాస్ గౌడ్
- బంద్ ఫర్ జస్టిస్ తో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పీఠాలు కదిలిపోవాలి: విజిఆర్ నారగోని
- రాజ్యాంగ సవరణ మాత్రమే బీసీలకు శ్రీరామరక్ష: డి. రాజారామ్ యాదవ్
- బీసీ జర్నలిస్టుల అసోసియేషన్ మీడియా సమావేశంలో బీసీ జేఏసీ నేతల పిలుపు



**హైదరాబాద్,అక్టోబరు 16 (వార్తాప్రభ) :** ఈనెల 18న జరిగే రాష్ట్ర బంద్ సెగ ఢిల్లీకి తాకాలని బీసీ జేఏసీ చైర్మన్ ఆర్ కృష్ణయ్య పిలుపునిచ్చారు. గురువారం ఉదయం హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో సీనియర్ జర్నలిస్టు రమణ కుమార్ అధ్యక్షతన బీసీ జర్నలిస్టుల అసోసియేషన్ ఏర్పాటు చేసిన సమావేశానికి బీసీ జేఏసీ నేతలతో కలిసి ఆయన హాజరయ్యారు. అనంతరం ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ.. 42 శాతం రిజర్వేషన్లు సాధించేవరకు ఈ పోరాటం ఆగదని, బీసీలంతా ఏకమై రాష్ట్ర బంద్ ను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర బంద్ ముగింపు కాదని.. ఇది ఆరంభం మాత్రమేనని వర్కింగ్ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. హైకోర్టు ఇచ్చిన తీర్పుపై సుప్రీంకోర్టు స్టే ఇవ్వడానికి నిరాకరించడం బీసీల పట్ల వ్యవస్థలు వ్యతిరేకంగా ఉన్నాయనడానికి నిదర్శనమని వైస్ చైర్మన్ విజిఆర్ నారగోని ఆరోపించారు. హైకోర్టు తీర్పుపై సుప్రీంకోర్టు స్టే ఇవ్వకపోవడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూర్తి బాధ్యత వహించాలని బీసీ జేఏసీ కో చైర్మన్ డి. రాజారాం యాదవ్ అన్నారు. బీసీలకు 42% రిజర్వేషన్ల పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి లేదని ఆరోపించారు. సమగ్ర కులగణన మొదలుకొని.. బిల్లును రాష్ట్రపతికి పంపడం, అది పెండింగ్ లో ఉండగానే ఆర్డినెన్స్ తేవడం, ఆర్డినెన్స్ గవర్నర్ దగ్గర పెండింగ్ లో ఉండగానే జీవో 9ని తీసుకురావడం వరకు రేవంత్ రెడ్డి చేసిన తప్పిదాల వల్లే కోర్టులు బీసీ రిజర్వేషన్లను కొట్టేసే పరిస్థితి వచ్చిందని రాజారాం యాదవ్ విమర్శించారు. ఇప్పటికైనా జనాభా ప్రాతిపదికన ఎస్సీ, ఎస్టీ సోదరులకు రాజ్యాంగంలో రక్షణ కల్పించినట్టుగానే.. రాజ్యాంగ సవరణ ద్వారా బీసీల రిజర్వేషన్లకు రక్షణ కల్పించాలని రాజారామ్ యాదవ్ డిమాండ్ చేశారు. అలాగే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చెప్పినట్లు.. రిజర్వేషన్ల అమలును రాష్ట్రాలకే అప్పగించాలని, అప్పుడే బీసీలకు న్యాయం జరుగుతుందని అన్నారు. దీని కోసం భవిష్యత్తులో జరిపే సుదీర్ఘ పోరాటంలో కులాలు, సంఘాలు, పార్టీలకు అతీతంగా ఉద్యమించడానికి అందరూ కలిసి రావాలని రాజారాం యాదవ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ జర్నలిస్టుల అసోసియేషన్ నాయకులు మేకల కృష్ణ, కొత్త లక్ష్మణ్ పటేల్, నీలకంఠం ముదిరాజ్, బొమ్మ అమరేందర్, వివిధ కుల సంఘాలు బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలింగ్ గౌతమ్ గౌడ్ జన్మదిన వేడుకలు

**వివిధ సేవా కార్యక్రమాలు**







**శేరిలింగంపల్లి,అక్టోబర్ 16 (వార్తాప్రభ):** శేరిలింగంపల్లి నియోజకవర్గం హఫీజ్ పేట్ డివిజన్ కి చెందిన సీనియర్ నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్ జన్మదినం సందర్భంగా కార్పొరేటర్లు ఉప్పలపాటి శ్రీకాంత్ ,నార్నె శ్రీనివాసరావు,సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి తో కలిసి శాలువతో సత్కరించి కేక్ కట్ చేసి జన్మదినం శుభాకాంక్షలు తెలియచేసి దివ్యాంగులకు విల్ చైర్లు మరియు మహిళ సోదరీమణులకు చీరలు పంపిణీ చేసిన పిఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, గ్రామవాసులు, మహిళలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## రైతన్న,గౌడ్అన్నకు అందుబాటులో పనిముట్ల కొలిమి

**దంతాలపల్లిలో నాయకపు కళ్యాణ్ పనితీరు బేష్**










**దంతాలపల్లి, అక్టోబర్ 16 (వార్తాప్రభ) :** దంతాలపల్లి మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ పక్కన రిత్విక కమ్మరి కొలిమి ఏర్పాటు చేసి పేద రైతులకు అందుబాటులో సరసమైన ధరల్లో పనిముట్లను అందిస్తున్నట్లు ప్రోప్రైటర్ నాయకపు కళ్యాణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునికమైన మిషన్ ద్వారా రైతులకు కావాల్సిన నాదెండ్లు గొడవలు కత్తులు గొడ్డళ్ళు, గీత వివిధ రకాల చేతివృత్తుదారులకు కావలసిన పనిముట్లను వారు కోరిన విధంగా వివిధ రకాల డిజైన్లతో తయారుచేసి అందిస్తున్నానని, పేద మధ్యతరగతిలో పుట్టిన నేను కుటీర పరిశ్రమను ఏర్పరచుకొని రైతులకు కావలసిన పనిముట్లను తయారు చేసి నాణ్యతతో కూడిన పనిముట్లను అందిస్తున్నానని,మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కళ్యాణ్ కోరారు పేద మధ్యతరగతి బడుగు బలహీన వర్గాల నుంచి నేను వచ్చిన వ్యక్తిని కాబట్టి అందరికీ అందుబాటులోకి పనిముట్లను తయారుచేసి వారికి అందిస్తున్నానని అన్నారు ప్రజలు ఈ విషయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఆర్థిక లావాదేవీలు కాదు ప్రజలకు అవసరమైన పనిముట్లను సరసమైనదారులకు సమయం లో అందించడమే మా లక్ష్యం అని కళ్యాణ్ అన్నారు, నా కుటుంబాన్ని ప్రభుత్వం గుర్తించి నాకు ఆర్థిక మరియు కుటుంబ సహాయానికి ప్రభుత్వం ముందు ఉండాలి అని మాదిగ పరిశీలన గుర్తించాలని ఆయన కోరారు

## హిలిక్స్ హాస్పిటల్ వద్ద యూటర్న్ మార్పు : ట్రాఫిక్ సీఐ ప్రశాంత్



**శేరిలింగంపల్లి,అక్టోబర్ 16 (వార్తాప్రభ):** శేరిలింగంపల్లిలోని మియాపూర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న మదీనాగూడ హీలిక్స్ హాస్పిటల్ వద్ద యు-టర్న్‌ను మార్చినట్లు ట్రాఫిక్ సీఐ ప్రశాంత్ తెలిపారు. మదీనాగూడ హీలిక్స్ హాస్పిటల్ వద్ద ట్రాఫిక్ చాలా నెమ్మదిగా కొనసాగుతున్నట్లు పరి శీలించామని అన్నారు .అందులో భాగంగా గురువారం ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు గాను అక్కడ ఉన్న యు-టర్న్‌ను మరో చోటుకు మార్చినట్లు తెలిపారు .హీలిక్స్ హాస్పిటల్ వద్ద ఉన్న యు-టర్న్‌ను అక్కడే ఉన్న సౌత్ ఇండియా షాపింగ్ మాల్ వద్దకు మార్చామని తెలిపారు. వాహనదారులు ఈ విషయాన్ని గమనించి ట్రాఫిక్ సజావుగా సాగేందుకు సహకరించాలని కోరారు.

## "సీపీఆర్"పై అవగాహన తప్పనిసరి!!

- శిక్షణ ద్వారా ఎక్కువ మంది ప్రాణాలను కాపాడవచ్చు
- ప్రభుత్వ ఆసుపత్రిలో సీపీఆర్ అవేర్నెస్ వీక్





**పెద్దపల్లి/ గోదావరిఖని: అక్టోబర్ 16 (వార్తాప్రభ ప్రతినిధి)** ప్రజల సంక్షేమం కోసం అందరికీ సీపీఆర్( కార్డియో పల్మనరీ రిసోసిటేషన్ ) ప్రక్రియపై అవగాహన కల్పించే ప్రయత్నంలో భాగంగా ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని అనస్థీషియాలజీ విభాగం డాక్టర్లు తెలిపారు. ఈ మేర కు గురువారం గోదావరిఖని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో సిపిఆర్ అవేర్నెస్ వీక్ కార్యక్రమంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు డాక్టర్లు మాట్లాడుతూ......ఒక వ్యక్తికి అకస్మాత్తుగా కార్డియాక్ అరెస్టు అయినప్పుడు వారికి సీపీఆర్ చేసినట్లయితే ప్రమాదం నుంచి కాపాడగలుగుతామన్నారు. ఇది లేకపోవడం వల్ల మరణాలు సంభవిస్తున్నాయని, సీపీఆర్ ట్రైనింగ్ సడన్ కార్డియాక్ అరెస్టు అయినప్పుడు ప్రథమ చికిత్స అందించాలని పేర్కొన్నారు. సీపీఆర్ అనేది సడన్ కార్డియాక్ అరెస్టు, స్పందనలో కీలకమైనదని, గుండె అకస్మాత్తుగా కొట్టుకోవడం ఆగిపోయినప్పుడు, మెదడు ఇతర ముఖ్యమైన అవయవాలకు రక్తప్రసరణకు అంతరాయం ఏర్పడి వెంటనే సహాయం అందించకపోతే మెదడు దెబ్బతినడం లేదా మరణం నిమిషాల్లో సంభవిస్తుందని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఆర్ఎంఓ డాక్టర్ రాజు, డాక్టర్ అరుణ, వైద్యులు, ఇతర శాఖల సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు అమరుల త్యాగాలకు గుర్తుగా పోలీస్ ఫ్లాగ్ డే!!

- అక్టోబర్ 21 నుండి 31 వరకు వివిధ కార్యక్రమాలు
- త్యాగాల ఫలితమే నేటి శాంతియుత భద్రత సమాజం
- రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా



**పెద్దపల్లి/ గోదావరిఖని: అక్టోబర్ 16 (వార్తాప్రభ ప్రతినిధి)** ప్రజా ఆస్తుల రక్షణ, సంఘ విద్రోహ కార్యకలాపాలను అరికట్టే క్రమంలో విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసుల త్యాగాలు మరువలేనివని రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా అన్నారు. ఈ మేరకు గురువారం పత్రిక ప్రకటనలో పోలీసులకు డే వివరాలను వెల్లడించారు. పోలీసు అమరుల త్యాగాలకు గుర్తుగానే పోలీస్ ఫ్లాగ్ డే నిర్వహిస్తున్నామని, పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 21వ తేది నుంచి 31వ తేదీ వరకు పోలీసు ఫ్లాగ్ డే వారోత్సవలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వారి త్యాగాల ఫలితమే నేటి శాంతియుత భద్రతతో కూడిన సమాజమని తెలిపారు. ఈ సందర్భంగా వ్యాసరచన పోటీలు, ఫోటో....షార్ట్ ఫిలిం కాంపిటీషన్స్, ర్యాలీలు, అవగాహన కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ప్రకటనలో వెల్లడించారు.

## బీసీ రిజర్వేషన్ అమలు కొరకు 18 న జరిగే బంద్ ను జయప్రదం చెయ్యండి

**బీసీ సంఘాల నాయకుల పిలుపు**




**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 16, (వార్తాప్రభ) :** ఈ నెల 18న బీసీ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఇచ్చన రాష్ట్రవ్యాప్త బంధు పిలుపు మేరకు గురువారం జగద్గిరిగుట్ట కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో సన్నాక కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ఉపాధ్యక్షుడు ప్రవీణ్ అధ్యక్షత వహించగా బీసీ సంఘాల నాయకులు పాల్గొని బీసీ రిజర్వేషన్లు అమలు కొరకు, చట్టసభల్లో 42 శాతం రిజర్వేషన్లను వెంటనే అమలు చేయాలని, పార్లమెంటులో బీసీ బిల్లును ఆమోదింప చేయాలని 18న జరిగే రాష్ట్రవ్యాప్త బంద్ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట ప్రాంతంలో కూడా బందును జయప్రదం చేయాలని ప్రజలను, స్థానిక వ్యాపారవేత్తలను కోరడం జరిగింది. అనేక సంవత్సరాలుగా అనేక బీసీ సంఘాలు కొట్లాడుతున్నప్పటికీ నేడు కాంగ్రెస్ రాష్ట్ర రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చినటువంటి జీవో నెంబర్ 9 అమలు చేయాలని గవర్నర్ వెంటనే బిల్లును ఆమోదించి రాష్ట్రపతికి పంపించాలని లేనిపక్షంలో ఇక్కడ జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు అన్యాయం జరుగుతుందని కావున గవర్నర్ వెంటనే రాష్ట్రపతికి పంపించి ఆర్టికల్ 9 లో చేర్చి బీసీ బిల్లును ఆమోదింప చేసుకోవడానికి ఇప్పటికైనా బీసీలందరూ రాజకీయాలకతీతంగా ఒక్కటై 18న జరిగేటువంటి రాష్ట్రవ్యాప్త బంధు ను జయప్రదం చేస్తే ఖచ్చితంగా రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు దిగిరాక తప్పదని కావున ఈ బంద్ ను జయప్రదం చేయడానికి ప్రతి ఒక్కరు బీసీల ఐక్యతను చాటి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర నాయకులు ఉమా మహేష్, జిల్లా నాయకులు స్వామి, శ్రీనివాస్, బీసీ నాయకులు సాయికుమార్ పంతుల, నందగిరి సతీష్, పద్మశాలి సంఘం నాయకులు పల్లె దత్తాత్రేయ, మాయకోటి ప్రభాకర్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్రం సంజీవ్, రాష్ట్ర నాయకురాలు రజిత పటేల్, సదానంద్, జానకిరామ్, వేణుగోపాల్, యాదవ సంఘం అధ్యక్షుడు గండి రాజు యాదవ్, శ్రీనివాస్ చారి, కృష్ణ,రజక సంఘం నాయకుడు నరసింహులు,దళిత సంఘం నాయకులు కొమ్ము వెంకటేష్,దొరవి బాబు,ఏఐటీయూసీ నాయకులు హరినాథ్ రావు, సుంకి రెడ్డి, జంబు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్.అర్.విద్యాసంస్థలు నమ్మకమే కాదు, విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా



**శేరిలింగంపల్లి,అక్టోబర్ 16 (వార్తాప్రభ):** ఒకటి కాదు..రెండు కాదు.. పది కాదు..ఇరవై కాదు.. ఏకంగా హైదరాబాద్ క్యాంపస్ ల నుంచి 68 మంది విద్యార్థులు నీట్ లో సత్తా చాటారు. 2023-2025వ ఏడాదిలో రెగ్యులర్ విద్యార్థులు 68 మంది ఎంబీబీఎస్ సీట్లను సాధించారు. నీట్ 2025 లో ఉత్తమ ర్యాంకులు సాధించి రాష్ట్రంలోనే ప్రతిష్టాత్మకమైన మెడికల్ కళాశాలలో సీట్లు సాధించిన హైదరాబాద్ విద్యార్థులను బుధవారం ఎస్ఆర్ కళాశాల ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. హైదరాబాద్ మల్లంపేట్ లోని ఎస్ఆర్ క్యాంపస్ నందు నిర్వహించిన కార్యక్రమంలో 2023-25 విద్యాసంవత్సరంలో హైదరాబాద్ ఎస్ఆర్ కళాశాలల విభాగంలో రెగ్యులర్ ఇంటర్ తో పాటుగా నీట్ కోచింగ్ తీసుకున్న విద్యార్థులలో 68 మంది ఎం.బి.బి.యస్ సీట్లు సాధించడంపై యాజమాన్యం హర్షం వ్యక్తం చేసింది. వీరిని ప్రత్యేకంగా ఎస్ఆర్ విద్యాసంస్థల చైర్మన్ ఎనగందుల వరదారెడ్డి, డైరెక్టర్స్ మధుకర్ రెడ్డి,సంతోష్ రెడ్డి,సీఈవో సురేందర్ రెడ్డి,నీట్ కోఆర్డినేటర్ సుధాకర్,డి.జీ.యంలు భగవాన్ రెడ్డి, వాసుదేవరెడ్డి,కోర్డిన్ శ్రీనివాస్ అభినందించారు. ఎస్ఆర్ విద్యాసంస్థల చైర్మన్ ఎనగందుల వరదారెడ్డి. ఈ సందర్భంగా మాట్లాడుతూ..ఎస్ఆర్ విద్యాసంస్థలు విద్యార్థులకు ఉన్నతమైన మార్గదర్శకం చూపించడంలో అగ్రస్థానంలో నిలిచిందన్నారు. విద్యార్థుల బంగారు భవిష్యత్ కు బలమైన పునాదులను వేసిన చరిత్ర ఎస్ఆర్ విద్యాసంస్థలదని చెప్పారు. ఎస్ ఆర్ అంటే ఓ నమ్మకమే కాదు..భవిష్యత్ కు భరోసా అని ఎంబీబీఎస్ సీట్లు సాధించిన విద్యార్థులు మరోసారి నిరూపించారని కొనియాడారు. నీట్ లో ఉన్నతమైన కోచింగ్ తో పాటు,సీనియర్ అధ్యాపకుల వివరణాత్మక బోధన,వారాంతపు పరీక్షలు,స్టడీ అవర్స్, విద్యార్థులకు సందేహాలు నివృత్తి చేయడం వంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్లే మంచి ర్యాంకులు సాధించామన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్స్,డీన్స్,ప్రిన్సిపాల్స్ మరియు అధ్యాపకులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## రాయదుర్గంలో మరోసారి భూముల వేలం.. గజం రూ. 3,10,000...!

**హైదరాబాద్, అక్టోబర్ 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)** నాలెడ్జ్ సిటీలోని 4,718.22 చదరపు గజాల వేలానికి టీజీఐఐసీ నోటిఫికేషన్‌నవంబర్ 11న మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు వేలంఇటీవల రాయదుర్గంలో రూ. 177 కోట్లు పలికిన ఎకరం భూమి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ భూముల వేలానికి మరోసారి సిద్ధమైంది. రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి మండలం, రాయదుర్గం పరిధిలోని నాలెడ్జ్ సిటీలో 4,718.22 చదరపు గజాల ప్రభుత్వ స్థలాన్ని వేలం వేయడానికి టీజీఐఐసీ నోటిఫికేషన్ జారీ చేసింది. గజానికి రూ. 3,10,000 రిజర్వ్ ధరను నిర్ణయించినట్లు టీజీఐఐసీ పేర్కొంది. ఈ భూమికి సంబంధించిన ఈ-వేలం నవంబర్ 11న మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు టీజీఐఐసీ కార్యాలయంలో జరుగుతుందని తెలిపింది. ఇటీవల రాయదుర్గంలో టీజీఐఐసీ 18.67 ఎకరాలను వేలానికి పెట్టింది. తొలి విడతలో 7.67 ఎకరాలను వేలం వేయగా, ఎకరం భూమి రూ. 177 కోట్లు పలికింది. రాష్ట్రంలో ఇప్పటి వరకు జరిగిన భూముల వేలంలో ఇది అత్యధిక ధర. 7.67 ఎకరాల భూమిని రూ. 177 కోట్ల చొప్పున రూ. 1,356 కోట్లకు ఎంఎస్ఎం రియాల్టీ సంస్థ దక్కించుకుంది. ఈసారి గజానికి రూ. 3,10,000 అంటే ఎకరాకు రూ. 124 కోట్లుగా వస్తుంది.

# వార్తా ప్రభ హైదరాబాద్

## జీడిమెట్ల ట్రాఫిక్ కానిస్టేబుల్ శివకుమార్ కి అభినందన



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 16, (వార్తాప్రభ) :** జీడిమెట్ల ట్రాఫిక్ సిఐ నరసింహారావు ఆధ్వర్యంలో ట్రాఫిక్ కానిస్టేబుల్ శివ చేస్తున్నటువంటి సేవా కార్యక్రమాలు బుధవారం ప్రాణాలకు తెగించి రెప్పపాటులో జరగబోయే ప్రమాదాన్ని ఆపడం జరిగినది. ఒక్క క్షణం ఆలస్యం చేసి ఉంటే ఒక నిండు ప్రాణం బస్సు కింద నలిగిపోయి ఉండేది. బస్సు పక్క నుండి వెళ్తున్నటువంటి టు వీలర్ బైక్ పైన ఉన్నటువంటి వ్యక్తి ఒక్కసారిగా జారి కింద పడిపోవడంతో ఆ వ్యక్తిని శివ అనే ట్రాఫిక్ కానిస్టేబుల్ కాపాడారు. ఈ సందర్భంగా ఎస్ పి ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ కానిస్టేబుల్ ని కలిశారు. అనంతరం కానిస్టేబుల్ తో మాట్లాడుతున్నప్పుడు రక్తదానం, మిగిలిపోయిన అన్నంని పేద ప్రజలకు పంచడంలో కూడా తను సేవలందిస్తున్నట్లు తెలుసుకొని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి జి నాయుడు , మరలింగ , పవన్ , ముఖేష్ పాల్గొన్నారు.

## తెలంగాణ బిసి జేఏసీ బంద్ కు సంపూర్ణ మద్దతు

**తెలంగాణ సగర సంఘం ప్రకటన**




**శేరిలింగంపల్లి,అక్టోబర్ 16 (వార్తాప్రభ):** తెలంగాణ రాష్ట్రంలో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 18 వ తేదీన తెలంగాణ బిసి జేఏసీ ఇచ్చిన బంద్ కు తమ సంపూర్ణ మద్దతును ప్రకటిస్తున్నామని తెలంగాణ సగర సంఘం రాష్ట్ర కమిటీ స్పష్టం చేసింది. గురువారం గచ్చిబౌలి లోని సగర సంఘం కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో రాష్ట్ర నాయకులు మాట్లాడారు. రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సగర మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్న ఈ బంద్ ద్వారా బిసి ల చైతన్యం ప్రదర్శించాలని పిలుపునిచ్చారు. 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయకుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తే సహించేది లేదని అన్నారు. రాజ్యాంగ సవరణ చేసి చట్ట పరంగా నే రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాజకీయ,విద్య, ఉద్యోగాలలో జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సగరులు బంద్ లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సగర సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మోడల ఆంజనేయులు సగర,చిలుక శ్రీనివాస్ సగర,దిండి శేఖర్ సగర, సంయుక్త కార్యదర్శి సంగిశెట్టి గంగాధర్ సగర,కార్యనిర్వాక కార్యదర్శి బంగారి ఆంజనేయులు సగర,మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మోడల ఆంజనేయులు సగర, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు మోడల రవి సగర,సగర సంఘం నాయకులు కేపీ వెంకటేష్ సగర, ఖాజా సగర,రాజు సగర,కృష్ణ సగర తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక.. ఓట్ల అక్రమాల పిటిషన్‌పై హైకోర్టు కీలక ఉత్తర్వులు.

***ఓటరు జాబితాలో అక్రమాలు జరిగాయని బీఆర్ఎస్ పిటిషన్***
***పిటిషన్‌ను పరిశీలిస్తున్నట్లు ఈసీ చెప్పిందన్న హైకోర్టు***
***అందుకే ప్రత్యేకంగా ఆదేశాలు ఇవ్వలేమన్న హైకోర్టు***

**హైదరాబాద్, అక్టోబర్ 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)** జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఓటర్ల జాబితాలో అక్రమాలు జరిగాయంటూ బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత, మాజీ మంత్రి కేటీఆర్ దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు ఈరోజు విచారణ ముగించింది. ఈ పిటిషన్‌ను చట్ట ప్రకారం పరిశీలిస్తున్నామని ఎన్నికల కమిషన్ స్పష్టం చేసిందని, ఈ నేపథ్యంలో ప్రత్యేకంగా కోర్టు ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదని హైకోర్టు సీజే ధర్మాసనం ఉత్తర్వుల్లో పేర్కొంది. పిటిషనర్ల తరఫున సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది దామా శేషాద్రి నాయుడు వాదనలు వినిపించారు. జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఒకే వ్యక్తికి రెండు ఓట్లు ఉన్నాయని, ఇలా 942కు పైగా ఓట్లను గుర్తించినట్లు తెలిపారు. నియోజకవర్గానికి సంబంధం లేని 12 వేలకు పైగా ఓట్లను గుర్తించినట్లు చెప్పారు. అనుమానాస్పద ఓట్లు, బోగస్ ఓట్లు, ఒకరికి ఒకటి కంటే ఎక్కువ ఓట్ల వివరాలను ఈ నెల 13న ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకు వెళ్లినా పట్టించుకోలేదని అన్నారు. ఎన్నికల కమిషన్ తరఫున దేశాయ్ అవినాశ్ రెడ్డి వాదనలు వినిపించారు. ఓటర్ల జాబితా నిరంతర ప్రక్రియ అని, 365 రోజుల పాటు ఓటర్ల నమోదు, తొలగింపు, సవరణ జరుగుతూనే ఉంటుందని కోర్టుకు తెలిపారు. ఓటర్ల జాబితాను ఈ ఏడాది జులైలో ప్రచురించి అభ్యంతరాలు కోరామని, కానీ అప్పుడు ఎలాంటి అభ్యంతరాలు రాలేదని కోర్టుకు తెలియజేశారు. నోటిఫికేషన్ విడుదలైన తర్వాత పిటిషనర్లు అత్యవసర పిటిషన్ దాఖలు చేశారని పేర్కొన్నారు. ఎన్నికల కమిషన్ అభ్యంతరాలను పరిశీలిస్తున్న సమయంలో పిటిషన్ దాఖలు చేయడాన్ని తప్పుబట్టారు. కాబట్టి ఆ పిటిషన్ విచారణార్హం కాదని కోర్టుకు తెలియజేశారు. ఈ నెల 21వ తేదీ వరకు అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుంటామని కోర్టుకు తెలిపారు. ఇరువైపుల వాదనలు విన్న ధర్మాసనం పిటిషన్లపై విచారణ ముగించినట్లు తెలిపింది. పిటిషనర్ల ఫిర్యాదులను పరిశీలిస్తున్నట్లు ఈసీ తెలిపినందున ప్రత్యేక ఆదేశాలు అవసరం లేదని పేర్కొంది.

# ఎడిటోరియల్

## సోషల్ మీడియాతో లాభమెంత.. జగన్ ..!

సోషల్ మీడియాతో జగన్ కు ఏమైనా లాభం చేకూరుతోందా? ముఖ్యంగా ఎక్స్ ఖాతా ద్వారా ఆయనకు ఏదైనా ప్రయోజనం వస్తుందా.. అంటే లేదనే సమాధానం వినిపిస్తోంది. ఎందుకంటే సోషల్ మీడియా ఖాతాలు కేవలం 30 నుంచి 40 శాతం మందికి మాత్రమే చేరువవుతాయి. పైగా నెటిజన్లు మాత్రమే సోషల్ మీడియాను ఫాలో అవుతారు. వీరిలోను ఎక్కువ మంది మేధావులు, చదువుకున్న వారే ఉంటున్నారు. వీరికి రాజకీయంగా పరిజ్ఞానం ఉంటుంది. ఏది వాస్తవం, ఏది అవాస్తవం గతంలో ఏం జరిగింది.. ప్రస్తుతం ఏం జరుగుతుంది అన్నది కూడా వీరికి బాగా అవగాహన ఉంది. ఈ నేపథ్యంలో జగన్ సోషల్ మీడియా ద్వారా చేస్తున్న కామెంట్లు లేదా వ్యాఖ్యలు పెద్దగా ప్రభావం చూపించడం లేదని పార్టీ వర్గాల్లోనే చర్చ జరుగుతోంది. మాస్ ఇమేజ్ ఉన్న జగన్ జనంలోకి వస్తే ఉండే రియాక్షన్ గాని స్పందన గాని సోషల్ మీడియాలో పెడుతున్న పోస్టులకు రావడం లేదన్నది వాస్తవం. గత 15 మాసాలుగా జగన్ కేవలం సోషల్ మీడియాకి మాత్రమే మెజారిటీగా సమయం కేటాయిస్తున్నారు. మరి ప్రజల్లోకి రావడం ఆయనకి ఇష్టం లేక అలా చేస్తున్నారా లేకపోతే ఇంకా సమయం ఉందని భావిస్తున్నారో తెలియదు గాని కేవలం ఎక్స్ ఖాతాలో కామెంట్లు చేయటం, సుదీర్ఘ వ్యాసాలు రాయటం వంటివి చేస్తున్నారు. దీనివల్ల అనుకున్న ఇమేజ్ అయితే రావడం లేదు. మెజారిటీ ప్రజలకు కూడా ఇవి చేరడం లేదు. కీలకమైన పి పిపీ విధానం పై జగన్ సుమారు పది పదిహేను స్వీట్లు చేశారు. కానీ ఇవన్నీ సుదీర్ఘంగా ఉండడం విశ్లేషణ చేస్తున్నట్టుగా అనిపించడం నేపథ్యంలో ఇది పెద్దగా ప్రజల్లోకి చేరలేదు. నిజానికి ఎక్స్ ఖాతాలో పెట్టే కామెంట్లు ఎప్పుడు చురుగ్గా ఉండాలి. స్పష్టంగా ఉండాలి .చిన్నవిగా కూడా ఉండాలి. కానీ సుదీర్ఘ వ్యాసాలు రాస్తున్న క్రమంలో జగన్ ఏం చెబుతున్నారన్నది మేధావులకు సైతం అంత చెక్కని విషయంగా మారింది. ఇక సామాన్య ప్రజలకు చేరడం అనేది ప్రశ్నార్థకంగానే ఉంది. అదే సమయంలో రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అప్పులపై కూడా సుమారు ఏడుఎనిమిది సార్లు ఆయన సోషల్ మీడియా వేదికగా స్పందించారు. ఇది కూడా ప్రజలకు చేరువు కాలేదు. అంటే ఒక రకంగా చెప్పాలంటే సోషల్ మీడియా తనకు ఏదో మేలు చేస్తుంది.. అని జగన్ భావిస్తూ ఇంటికే పరిమితం అయినప్పటికీ అది అనుకున్న ప్రయోజనం చేకూర్చకపోగా ప్రజలకు చేరని విధంగా మారింది అన్నది వాస్తవం. ఈ పరిస్థితి నుంచి బయటికి రావాలంటే జగన్ నేరుగా ప్రజల్లోకి రావాల్సిన అవసరం ఉంది. ప్రజల సమస్యలను పట్టించుకోవాల్సిన అవసరం ఉంది. ఇటీవల ఆయన నర్సీపట్నంలో పర్యటించినప్పుడు భారీ ఎత్తున జనాలు తరలివచ్చారు. ఆయనకు హారతులు కూడా ఇచ్చారు. ఈ పరిస్థితి ముందు ముందు కూడా కొనసాగితే జగన్కు కొంతమేరకు మేలు జరుగుతుందనేది వాస్తవం. లేకపోతే కేవలం జగన్ ఎక్స్కే పరిమితం అయితే అది మేధావుల వరకు చేరినా వారు ఎలాగూ జగన్ గత పాలనను విమర్శిస్తున్న నేపథ్యంలో ఇప్పుడు ఎన్ని విషయాలు చెప్పినా చెవికి ఎక్కించుకునే పరిస్థితి అయితే కనిపించడం లేదు. సో ఎలా చూసుకున్నా సోషల్ మీడియా వల్ల జగన్కు వచ్చిన ప్రయోజనం కంటే నష్టమే ఎక్కువగా ఉంది.

## గొల్లపూడి పంచాయతీ పరిధిలో ఘనంగా పోషణ మసోత్సవాలు



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పోషణ మాసోత్సవాల్లో భాగంగా ఐ సి డి ఎస్ వారు గొల్లపూడి గ్రామంలో పోషణ మాసోత్సవాలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐ సి డి ఎస్ విజయవాడ రూరల్ సి డి పి ఓ శ్రీమతి భానుమతి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి సరైనటువంటి పోషణ చాలా అవసరమని, అందరూ కూడా అన్ని రకాల ఆహారాలు తీసుకోవాలని అన్నారు. ప్రతిరోజు మరి ముఖ్యంగా శక్తినిచ్చేటివి, శరీర నిర్మాణానికి ఉపయోగపడేటివి వ్యాధి నిరోధక శక్తినిచ్చేటటువంటి ఆహారాలు తీసుకోవాలని వివరించారు. మరీ ముఖ్యంగా గర్భవతులు బాలింతలు అలానే రెండు సంవత్సరాల్లోని పిల్లలకు ఐసిడిఎస్ ద్వారా అందజేస్తున్నటువంటి పౌష్టిక ఆహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని వివరించారు. న్యూట్రిషన్ స్టాల్ ను విజిట్ చేసి ప్రతి ఒక్కరు కూడా ఆ రకాల ఆహారాలు ఏ విధంగా చేశారో తెలుసుకోవాలని పోషకాహారం, పోషక విలువలు కలిగినటువంటి ఆహారం తీసుకోవాలని వివరించారు. విజయ వాహిని చారిటబుల్ ఫౌండేషన్ టాటా ట్రస్ట్ నుంచి ప్రోగ్రాం అసోసియేట్ కిన్నెర గర్భవతులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. సెక్టార్ సూపర్వైజర్ హెలెన్ పి ఎమ్ ఎమ్ వి వై ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు, ఏఎన్ఎంలు, ఆశాలు, తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద మనిషి పలుకులు



పెడచెవిని పెడుతారు
హితబోధను మూరు?లు
సదా వాదిస్తారు
ఇల వితండవాదులు
కొండెగాళ్ళ మాటలు
చేయును మిత్రభేదము
పనికిరాని మనుషులు
రేపుతారు కలహము
ఎవని కడుపు వానికి
తొందర పెడుతుందోయ్!

మనవి కాని వాటికి
అర్రులు చాచరాదోయ్!
మితిలేని కోరికలు
పోగొట్టును శాంతము
అధికమైతే గనుక
చేయించును చెడు పనులు

**-గద్వాల సోమన్న,**
ఎమ్మిగనూరు, సెల్: 9966414580.

# ఆహా ఏమి రుచి తినరా మైమరచి

### భళా అనిపించిన ఎస్ ఆర్ సి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థుల ఫుడ్ ఫెస్టివల్



**విజయవాడ పశ్చిమ ,అక్టోబర్ 16: (వార్తా ప్రభ ప్రతినిధి)** ఆహా ఏమి రుచి తినరా మైమరచి అనేంతగా......విద్యార్థినీ విద్యార్థుల్లో నైపుణ్యాన్ని పెంచే విధంగా ఫుడ్ ఫెస్టివల్ ను నిర్వహించడం జరిగిందని శ్రీ రవీంద్ర ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ ప్రిన్సిపాల్ దెందులూరి ప్రశాంత్ కుమార్ అన్నారు. గురువారం బెజ్జాల మేడ వీధి నన్నే సాహెబ్ వీధి లో శ్రీ రవీంద్ర ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ వద్ద విద్యార్థినీ విద్యార్థులు వారి తల్లిదండ్రులతో కలిసి ఫుడ్ ఫెస్టివల్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు కరాటే, బిజినెస్ మేనేజ్మెంట్ నైపుణ్యం పెంచే విధంగా ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. 30 రూపాయలతో 30 వేల ఆదాయాన్ని ఎలా సృష్టించాలో తెలియజేయడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. 200 రకాల వంటకాలతో ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కారీ (దెయ్యాల గదిని) విద్యార్థిని విద్యార్థులు తయారుచేయడం విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులకు ఎంతగానో ఆకట్టుకుంది. ఈ ఫుడ్ ఫెస్టివల్ తో పాటు తల్లిదండ్రులకి ఆటపాటలు, గేమ్స్ వంటి కార్యక్రమాలను నిర్వహించారు. ఈ ఆటల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ ఆర్ సి స్కూల్ యూనియన్ సభ్యులు మజ్జి కవిత, కొక్కిలిగడ్డ మల్లేశ్వరి, కొక్కిలిగడ్డ శాంతి కుమారి, పిల్ల శ్రీదేవి, ప పాన మనీ, పోతిన భవాని తదితరులు కార్యక్రమంలో పాల్గొని విద్యార్థినీ విద్యార్థులకు సహాయ సహకారాలను అందజేశారు.

# జాతీయ సాహిత్య సాంస్కృతిక ఉత్సవాలు చేస్తున్నాం.... సహకరించండి!

### సాంస్కృతిక సారథి గోళ్ళ నారాయణరావుని కలిసిన కలిమిశ్రీ



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ మహా సంకల్పంతో ఎన్టీఆర్ జిల్లా యంత్రాంగం మరియు ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ సహకారంతో మల్లెతీగ సాహిత్యసేవా సంస్థ నిర్వహణలో నవంబరు 22, 23 తేదీలలో విజయవాడ తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో జరుగనున్న 'జాతీయ సాంస్కృతిక ఉత్సవాలకు ఆహ్వానించడం కోసం గురువారం విజయవాడలో సాంస్కృతిక సారథి, కామ్రేడ్ జి.ఆర్.కె.పోలవరపు సాంస్కృతిక సమితి వ్యవస్థాపక అధ్యక్షులు గోళ్ళ నారాయణరావుని ఉత్సవాల నిర్వహణ కమిటీ కన్వీనర్ కలిమిశ్రీ కలిశారు. విజయవాడలో సాంస్కృతిక వికాసం కోసం తలపెట్టిన రెండు రోజుల యజ్ఞంలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా నారాయణరావుని కోరారు. నాలుగు రాష్ట్రాల నుండి కళాకారులు, కార్టూనిస్టులు, రచయితలు వస్తున్నారని వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు కలిమిశ్రీ. ఈ సాంస్కృతిక మహోత్సవాలను విజయవంతం చేయడంలో నా పూర్తి సహకారాన్ని అందిస్తానని, ఉమ్మడిగా ఈ వేడుకల్ని విజయవంతం చేద్దామని, అతిథులకు ఆత్మీయ ఆతిథ్యాన్ని అందిద్దామని నారాయణరావు భరోసా ఇచ్చారు. ఈ కలయికలో పురప్రముఖులు మీసాల రాజేశ్వరరావు, గొరిపర్తి హనుమంతరావు, ఉత్సవాల కమిటీ బాధ్యులు చొప్పా రాఘవేంద్రశేఖర్, పి.చిదంబరం, వై.డి.ఆనంద్ పాల్గొన్నారు.

# అహ్మదాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ తో పౌర సేవలు

- విజయవాడను ఆధునిక సాంకేతికత తో అభివృద్ధి చేస్తాం
- విజయవాడ నగరపాలక సంస్థ మేయర్ రాయన భాగ్యలక్ష్మి

**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)**అహ్మదాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ తో పౌర సేవలు భేష్ అని, విజయవాడను ఆధునిక సాంకేతికత తో అభివృద్ధి చేస్తాం అని విజయవాడ నగరపాలక సంస్థ మేయర్ రాయన భాగ్యలక్ష్మి అన్నారు. అహ్మదాబాద్, గుజరాత్ లో అక్టోబర్ 15, 16 తేదీలలో నేషనల్ అర్బన్ కాన్క్లేవ్ అండ్ మెయరల్ సుమ్మిట్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ రాయన భాగ్యలక్ష్మి మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా అహ్మదాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ వారు నిర్వహించిన నేషనల్ అర్బన్ కాన్క్లేవ్ అండ్ మెయరల్ సుమ్మిట్- అక్టోబర్ 15, 16 తేదీలలో తాజ్ స్కైలాడ్, అహ్మదాబాద్ లో జరిగిందని, అందులో భాగంగా "షేపింగ్ ది ఫ్యూచర్ ఆఫ్ సిటీస్" అనే సదస్సు నిర్వహించారని అన్నారు. ఈ సదస్సులో 110 కి పైగా నగరాల నుండి మేయర్లు, నాయకులు పాల్గొన్నారని, ఈ రెండు రోజుల్లో నగరానికి అవసరమయ్యే ఆధునిక సాంకేతికత కూడిన అభివృద్ధిని వారు తెలుసుకున్నారు అని తెలిపారు. అందులో భాగంగా సబర్మతి రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్, అహ్మదాబాద్ బి ఆర్ టి ఎస్ మరియు మెట్రో, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా నగర పౌరులకు సేవలందించడం వంటివి తెలిపారు అన్నారు. అహ్మదాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ వారి వేస్ట్ ఎనర్జీ ప్లాంట్, నర్సాపూర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ను క్షేత్రస్థాయిలో చూపించి అందులో వారు చేసిన అభివృద్ధిని తెలిపారు అన్నారు. మహా నగరంగా మారుతున్న విజయవాడకు ఇవి ఎంతో అవసరమని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రివర్ ఫ్రంట్, ఆధునిక సాంకేతికతతో కూడిన పౌర సేవలు విజయవాడను అభివృద్ధి పథం లో నడుపుతుందని తెలిపారు.




# శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం నూతన పాలక మండలి పరిచయ కార్యక్రమం





**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఇంద్రకీలాద్రిపై మహా మండపము 4 అంతస్తు కార్యనిర్వాహణాధికారి వారి కార్యాలయం నందు దేవస్థాన సిబ్బందితో పరిచయ కార్యక్రమం గురువారం నిర్వహించారు. నూతనంగా నియమితులైన దేవస్థానం ధర్మకర్తల మండలి ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణను మరియు పాలక మండలి సభ్యులను దేవస్థానం సిబ్బందికి కార్యనిర్వహణాధికారి (ఈఓ) శీనా నాయక్ పరిచయం చేశారు. ఈ సందర్భంగా ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణ మాట్లాడుతూ, తాము భక్తి, సేవానిరతితో ఈ బాధ్యతలు చేపట్టామని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా ఆలయాభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. అన్ని విషయాల్లో ఈఓ కి సహకరించాలని ఆయన సిబ్బందిని కోరారు. దేవస్థానం ప్రతిష్టను పెంచేందుకు ధర్మకర్తల మండలి ఒకే జట్టుగా పనిచేస్తుందని ఈఓ కి ఆయన హామీ ఇచ్చారు. అనంతరం ఛైర్మన్, ధర్మకర్తల మండలి సభ్యులు బృందంగా ఆలయ ఆస్తులను పరిశీలించి ఆలయానికి చెందిన ప్రతి అంగుళం భూమిని, ఆస్తిని కాపాడేందుకు కృషి చేస్తామని ఛైర్మన్ స్పష్టం చేశారు. పరిచయ కార్యక్రమం ముగింపులో ఈఓ సీనా నాయక్ మాట్లాడుతూ, భవిష్యత్తులో బోర్డు సభ్యులు, ఈఓ కలిసికట్టుగా పనిచేసి, ఆలయాభివృద్ధి లక్ష్యాలను సాధిస్తామని, భక్తులకు అత్యుత్తమ సేవలు అందిస్తామని పేర్కొన్నారు.

# ఇబ్రహీంపట్నంలో సీసీ పుటేజీలు పరిశీలించిన ఎక్సైజ్ పోలీసులు



**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 15 (వార్తా ప్రభ ప్రతినిధి):** ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్ పరిసరాల్లో సీసీ కెమెరాలపై పోలీసులు ఫోకస్ పెట్టారు. కల్తీ మద్యం తయారీ గుట్టు రట్టయిన ఈ ప్రాంతంలో సీసీ కెమెరాల సామర్థ్యాన్ని పెంచుతున్నారు. ప్రస్తుతం 128 జీబీ ఉన్న సీసీ కెమెరాల సామర్థ్యాన్ని 250కి పైగా పెంచుతున్నట్లు తెలిసింది. 128 జీబీ కేవలం వారం రోజులు మాత్రమే స్టోరేజ్ అయ్యే అవకాశం ఉండటంతో 15 రోజులకు పైగా స్టోరేజీ ఉండే విధంగా సామర్థ్యాన్ని 250 జీబీకి పెంచుతున్నారు. హైదరాబాద్ రోడ్డు, భద్రాచలం రోడ్డు, విజయవాడ రోడ్డు, ఫెర్రీ రోడ్డు, ఎన్టీటీపీఎస్ రోడ్డులో మొత్తం 90 సీసీ కెమెరాలు ఉన్నట్లు గుర్తించారు. వీటన్నింటితో పాటు మాజీ మంత్రి జోగి రమేష్ ఇంటి పరిసరాల్లోనూ సీసీ కెమెరాల సామర్థ్యాన్ని అధికారులు పెంచారు. కల్తీ మద్యం కేసులో సీసీ పుటేజీల దృశ్యాలు అత్యంత కీలకం కానున్నాయి. ప్రధాన నిందితుడు అద్దేపల్లి జనార్ధన రావు ఆరోపణల నేపథ్యంలో మాజీ మంత్రి జోగి రమేష్ పాత్రపై సిట్ అధికారులు ఆరా తీశారు. జోగి ఇంటికి నిజంగా జనార్ధన రావు వెళ్లాడా? లేదా? అనేది సీసీ కెమెరాలు ద్వారా పరిశీలిస్తున్నారు. మరోవైపు కల్తీ మద్యం ఆర్టీసీ బస్సుల ద్వారా రవాణా చేశామని నిందితులు ఒప్పుకోవడంతో ఆ సమయాల్లో వచ్చిన ఆర్టీసీ బస్సులను అక్కడి నుంచి డంప్ కు ఎలా చేర్చారు? అనే విషయంపై సీసీ కెమెరా దృశ్యాలను రికార్డు చేస్తున్నట్లు సమాచారం.

### 47 వ,డివిజనులో వైసీపీకి నాయకుల ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం పై కోటి సంతకాల సేకరణ కార్యక్రమం



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి , మాజీ దేవాదాయ శాఖ మంత్రి పశ్చిమ వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ వెల్లంపల్లి శ్రీనివాస్ రావు , సూచనల మేరకు ప్రభుత్వ వైద్య కళాశాలలు ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ గురువారం నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 47 డివిజన్ కార్పొరేటర్ గోదావరి గంగ బాబు 47వ డివిజన్ అధ్యక్షుడు కూరాకుల నాగ నేతృత్వంలో 110 నెంబర్ బూతు కన్వీనర్ రెడ పొంగు క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో ప్రభుత్వ వైద్య కళాశాలలో ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ చేస్తున్న కోటి సంతకాల సేకరణ కార్యక్రమం భాగంగా ప్రజల నుండి సంతకాలు సేకరించడం జరిగింది ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి ట్రేడ్ యూనియన్ పశ్చిమ అధ్యక్షులు బోయెల్ల రాజేష్ మరియు షేక్ జాకీర్, షేక్ జబ్బర్ పాల్గొన్నారు.

### అగ్ని ప్రమాద నిరోధక అవగాహన కార్యక్రమం నిర్వహించిన విఎంసి ఫైర్ ఆఫీసర్స్







**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు అగ్ని ప్రమాదాలను నిరోధించడానికి గురువారం ఉదయం గాంధీనగర్ లో ఉన్న శైలజ థియేటర్ ను ఆకస్మిక తనిఖీ చేసారు వి యం సి సిబ్బంది. ఈ కార్యక్రమంలో అగ్ని ప్రమాదం జరగకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన నిరోధక చర్యలు, అగ్ని ప్రమాద నిరోధక పరికరాలను ఉపయోగించు విధానము, అగ్ని ప్రమాదం జరిగినప్పుడు మంటలను ఎలా అర్పాలి, ఎటువంటి పరికరాలను ఉపయోగించాలి, ఫైర్ స్ప్రింక్లర్స్, స్మోక్ డిటెక్టర్స్, ఎక్కడెక్కడ అమర్చాలి, వాటి వలన స్మోక్ అలారం ఎలా వస్తుంది, అగ్ని ప్రమాదం జరగకుండా కాంప్లెక్స్ చుట్టూ ఫైర్ సేఫ్టీ మెజర్స్ ఏమేం ఉండాలి వంటి విషయాలపై వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ మల్యాద్రి, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ కె. నరేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## రెవెన్యూ సిబ్బందితో సమీక్ష సమావేశం







**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎం ఆదేశాల మేరకు గురువారం ఉదయం ప్రధాన కార్యాలయంలో గల నూతన భవనంలోని మీటింగ్ హాల్లో రెవెన్యూ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు డిప్యూటీ కమిషనర్ (రెవెన్యూ) జి. సృజన. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం నగరంలో జరుగుతున్న సర్వే స్థితిగతులను సమీక్షించారు. ఈ సర్వేలో భాగంగా నగరపాలక సంస్థ పరిధిలో గల అన్ని ఖాళీ స్థలాలు, ఖాళీ స్థలాలుగానే ఉన్నాయా లేదా వాటి పైన ఇల్లు నిర్మించారా, ఒకవేళ ఇళ్లను నిర్మిస్తే వాటికి తగ్గట్టుగా ఖాళీ స్థలాల పన్నును ఇంటి పన్నుకి మార్చాలని, ఇంటి పన్నులు ఉన్న అసెస్మెంట్లకు నగరపాలక సంస్థ జారీ చేస్తున్న డిమాండ్ కు తగ్గట్టుగా ఉందా లేదా, ఒకవేళ అదనముగా రూములు నిర్మించిన, ఫ్లోర్లు నిర్మించిన, ఆ మార్పుకు తగ్గట్టుగా పన్నును ఈ సర్వే ద్వారా మార్చాలని అన్నారు. అడ్మిన్ సెక్రటరీలు ఫీల్డ్ వెరిఫికేషన్ చేసి కచ్చితంగా ఈ సర్వేను పూర్తి చేయాలని అన్నారు. అలాగే ప్రజలు కూడా సిబ్బంది తమ వద్దకు వచ్చినప్పుడు సహకరించాలని, పన్నులను సకాలంలో చెల్లించి నగరాభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కమిషనర్లు హెలెన్, ఏ యూ బి శర్మ, డి.శ్రీనివాస్, రెవెన్యూ ఆఫీసర్లు, ఇన్స్పెక్టర్లు, అడ్మిన్ సెక్రటరీలు పాల్గొన్నారు .

# కెయూ ఇంజనీరింగ్ క్యాంపస్ లో ఫ్రెషర్స్ డే వేడుకలు

**మచిలీపట్నం అక్టోబర్ 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కృష్ణా యూనివర్సిటీలో ఇంజనీరింగ్ కళాశాలలో కొత్తగా వచ్చిన విద్యార్థులకు ఆహ్వానం పలికే వేదిక ఫ్రెషర్స్ డే నూతన ఉత్సాహంతో ఆహ్లాదకర వాతావరణంలో వేడుకలా జరిగాయి. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వర్సిటీ ఉపకులపతి ఆచార్య కే రాంజీ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు వికాసం కూడా తప్పనిసరి అన్నారు.. సాంకేతికత అందిపుచ్చుకోవడంలో వయసుతో సంబంధం లేకుండా ముందుండాలనీ, కాలంతో పోటీపడి మనల్ని మనం ఎప్పటికప్పుడు నవీకరించుకోవాలని విద్యార్థులకు సూచించారు.. రెక్టార్ ఆచార్య ఎం వి బసవేశ్వర రావు మాట్లాడుతూ ఫ్రెషర్స్ డే యొక్క జోష్ మిమ్మల్ని చూస్తుంటే కనిపిస్తుందని, విద్యార్థి అనే వాడు కావలసినంత అల్లరి చేయవచ్చు కానీ ఈ నాలుగు సంవత్సరాలు ఇంజనీరింగ్ సరిగా చదువుకొని ఉద్యోగం తెచ్చుకున్నప్పుడు మాత్రమే జీవితానికి నిండుతనం వస్తుందని, కుటుంబానికి చేయూత అందించిన వారు అవుతారని




పేర్కొన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య ఎన్ ఉష మాట్లాడుతూ విద్యార్థులకు కావలసిన అన్ని వసతులను ఎప్పటికప్పుడు కాలానుగుణంగా ఏర్పాటు చేస్తున్నామనీ, మీరు చేయవలసిందిగా వాటిని సద్వినియోగం చేసుకొని జీవితంలో స్థిరపడాలని అభిలాషించారు. ఇంజనీరింగ్ కళాశాల డీన్ ఆచార్య వైకే సుందర కృష్ణ మాట్లాడుతూ ఇప్పటినుండే పరిశోధన పై దృష్టి సారిస్తే ఆఖరి సంవత్సరం వచ్చేసరికి ఉద్యోగం సాధించడం సులభతరం అవుతుంది అన్నారు. ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డా. ఆర్ విజయ కుమారి మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యార్థి అనే ట్యాగ్ మిమ్మల్ని సమాజంలో ఉన్నతంగా నిలబెడుతుందని, దానికి తగినట్టుగానే మీ నడవడిక, ఆలోచన ధోరణిని పెంపొందించుకోవాలని సూచించారు. విద్యార్థులకు క్యాంపస్ లోనే ఉద్యోగ, ఉపాధి అవకాశాల శిక్షణ ఇప్పిస్తున్నామన్నారు... అంతిమంగా క్యాంపస్ నుండి చదువు ముగించుకుని బయటకు వెళ్లే ప్రతి ఒక్క విద్యార్థి భవిష్యత్తు బాగుండాలని అభిలాషించారు. తదుపరి విద్యార్థుల కేరింతలతో ఆటపాటలతో గ్రూప్ డాన్స్ ల కోలాహలంతో ఆడిటోరియం అంతా సందడిగా మారింది. ఈ కార్యక్రమంలో బోధనా, బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య పనుల పర్యవేక్షణ చేసిన సర్పంచ్



**పెనుగంచిప్రోలు, అక్టోబర్ 16( వార్త ప్రభ)** మండల కేంద్రం అయిన పెనుగంచిప్రోలులో ప్రధాన రహదారుల వెంట జరుగుతున్న పారిశుధ్య పనులను సర్పంచ్ వేల్పుల పద్మకుమారి గురువారం పరిశీలించారు. ప్రతిరోజూ కార్మికులు చేసే పని గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. కార్మికుల వల్ల ఏదైనా ఇబ్బంది కలిగితే తన కార్యాలయంలో ఫిర్యాదు చేయాలని ఆమె సూచించారు. పారిశుధ్య పనులు బాగున్నాయని ప్రజలు సర్పంచ్ ను అభినందించారు...

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



**కోడూరు, అక్టోబర్16(వార్తా ప్రభ) :**మారుతున్న కాలాన్ని బట్టి ప్రతి ఒక్కరూ మారాలని తమ ఆరోగ్యం పట్ల బాధ్యత తీసుకుని కనీసం ఏడాదికి ఒకసారైనా ఫుల్ బాడీ చెకప్ చేయించుకోవాలని రేపల్లెకు చెందిన సంజీవని ఎమర్జెన్సీ అండ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ శిశు వైద్య నిపుణులు వసంతం వీర రాఘవయ్య అన్నారు. బుధవారం కోడూరులోని గోపాలకృష్ణ క్లినిక్ నందు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో బీపీ, షుగర్, థైరాయిడ్, గుండెకు సంబంధించిన సమస్యలు, లివర్ సమస్యలకు వైద్య పరీక్షలు నిర్వహించి, వైద్యం అందించి రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేసి వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. అనంతరం కోడూరు మండలంలోని ఆర్ఎంపి వైద్యులకు పలు వైద్య సలహాలు సూచనలు అందజేశారు. ఈ శిబిరం నందు 200 మందికి వైద్యం అందించడం జరిగిందని జరిగిందని నిర్వాహకులు యద్దనపూడి గోపాలకృష్ణ తెలియజేశారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ ఎస్సీ సాయి దుర్గ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమ కేసులకు భయపడేది లేదు

**పార్టీ శ్రేణులకు అండగా ఉంటాం**

**వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు దేవినేని అవినాష్**

**జోగి రమేష్ ను పరామర్శించిన అవినాష్**



**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 16(వార్తా ప్రభ ప్రతినిధి):**కూటమి ప్రభుత్వం తప్పుడు కేసులతో వైసీపీ శ్రేణులను ఇబ్బందుల పాలు చేస్తున్నారని, అక్రమ కేసులకు భయపడేది లేదని అన్నారు వైఎస్సార్సీపి జిల్లా అధ్యక్షులు దేవినేని అవినాష్.ఇబ్రహీంపట్నం లో మాజీ మంత్రి జోగి రమేష్ ను గురువారం పరామర్శించారు దేవినేని అవినాష్. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ మాజీ మంత్రి జోగి రమేష్ కు అండగా ఉన్నామని, వైఎస్ఆర్సిపి పార్టీ శ్రేణులు అందరికీ అండగా ఉంటుందని అభయమిచారు.ఈ ప్రభుత్వ పాలనలో ప్రతి వైసీపీ కార్యకర్త అక్రమ అరెస్టులకు సిద్ధంగానే ఉన్నారని, ఫిర్యాదు చేయడానికి మా పార్టీ మాజీ మంత్రులు, ఎమ్మెల్సీలు వెళితే సీపీ కలవలేదు, తెలుగుదేశం పార్టీ నుండి చోటా నాయకులు వెళ్తే సీపీ ఫిర్యాదు తీసుకుంటున్నారని పోలీసులు అధికార పార్టీకి కొమ్ముకాయటం సరికాదని అన్నారు.సీపీ ప్రజల కోసం పని చేస్తున్నారా? కూటమి ప్రభుత్వం కోసం పని చేస్తున్నారా? అని ప్రశ్నించారు.బుద్దా వెంకన్న చంద్రబాబు, లోకేష్ మెప్పు కోసం గుర్తించి పదవి ఇస్తారనే ఆశతో ఏదో మాట్లాడుతున్నారని,కల్తీ మద్యం కేసులో మైలవరం నియోజకవర్గ ఎమ్మెల్యే, ఎంపీ తో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు ఇన్వాల్వ్ అయి ఉన్నారని అన్నారు.వారు దొరికిపోయేసరికి మాజీ మంత్రి జోగి రమేష్ ప్రశ్నిస్తున్నారని తప్పుడు కేసులు పెడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం.

**మచిలీపట్నం అక్టోబర్ 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)**దేశం గర్వించేలా రాష్ట్రానికి గూగుల్ 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో రావడం హర్షించదగిన విషయమని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్, గొర్రెపాటి గోపీచంద్ అన్నారు. అభివృద్ధి, సంక్షేమ ప్రదాత చంద్రబాబు కృషితో రాష్ట్రానికి గూగుల్ పెట్టుబడులు పెద్ద ఎత్తున వచ్చినందున గురువారం మచిలీపట్నం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసి మీడియాతో మాట్లాడారు ఈ సందర్భంగా గొర్రెపాటి గోపీచంద్ మాట్లాడుతూ గూగుల్ పెట్టుబడులతో రాష్ట్ర ప్రజలందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం నిరుద్యోగ యువత కోసం 20 లక్షల ఉద్యోగుల సాధనకు నిరంతరం కృషి చేస్తోంది అన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 17 నెలల్లో చంద్రబాబు రాష్ట్రాన్ని ఇన్వెస్ట్మెంట్ అట్రాక్ట్ స్టేట్ గా నిలిపారు అన్నారు. రాష్ట్ర అభివృద్ధి ఇష్టం లేని వైసిపి నాయకులు రాష్ట్రానికి రావద్దంటూ గూగుల్ కు మెయిలు కూడా పెట్టి రాష్ట్ర అభివృద్ధిని ఏ విధంగా అడ్డుకున్నారో ప్రజలు గ్రహించాలి అన్నారు. వైసీపీతో రాష్ట్రానికి చేటు... ఆ పార్టీ అంతా విధ్వంస పార్టీ నేనని వైసీపీపై తీవ్రస్థాయిలో గోపీచంద్ మండిపడ్డారు. చరిత్ర సృష్టించాలన్న, తిరగ రాయాలన్న కేవలం చంద్రబాబు నాయుడు వల్లే సాధ్యం అన్నారు. 2014.... 2019 నడుమ ఇండియా లార్జెస్ట్ ఆటోమేటివ్ ఎఫ్ డి ఐ కియాను చంద్రబాబు తీసుకొచ్చారని, ఇప్పుడు



ఆ చరిత్రను తిరగరాస్తు ఇండియా సింగిల్ లార్జెస్ట్ ఎఫ్ డి ఐ ఇన్వెస్ట్మెంట్ ఇన్ హిస్టరీ. రాష్ట్రంలో గూగుల్ 15 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెడుతుంది అన్నారు. గూగుల్ రాక ద్వారా మన రాష్ట్రానికి ఎంతో లాభం ఉంది అన్నారు. గతంలో మైక్రోసాఫ్ట్ హైదరాబాద్ రూపు రేఖలు మార్చిన విధంగానే, ఇప్పుడు గూగుల్ విశాఖ తో పాటు రాష్ట్ర రూపురేఖలు మార్చబోతుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, మార్కెట్ యార్డ్ చైర్మన్, కుంచె నాని, మోటమర్రి వెంకట బాబా ప్రసాద్, లోగిశెట్టి వెంకటస్వామి, పల్లపాటి సుబ్రహ్మణ్యం, పి. వి. ఫణి కుమార్, ఎండి ఇలియాస్ పాషా, పిప్పళ్ళ వెంకట కాంతారావు, కార్పొరేటర్ దింట కుర్తి సుధాకర్, తలారి రాంబాబు, కర్రెడ్ల సుశీల, వేముల బుజ్జి, అద్దేపల్లి నిరంజన్, మంచాల రాంబాబు, ఈడే భాస్కరరావు, లంకే హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ పై అవగాహన

**టిడిపి పట్టణ అధ్యక్షులు సక్కూరి ధనుంజయ రెడ్డి**



**చంద్రగిరి అక్టోబర్ 16 :(వార్తా ప్రభ ప్రతినిధి):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ప్రవేశపెట్టిన "సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్" పథకంలో భాగంగా, ప్రజల్లో పన్ను చెల్లింపుపై అవగాహన, నూతన జిఎస్టి వల్ల వినియోగదారులకు కలిగే లాభాలను గురించి అవగాహన కల్పించేందుకు తిరుపతి జీఎస్టీ శాఖ మరియు ప్రాంతీయ రవాణా శాఖ సంయుక్తంగా చంద్రగిరిలోని టవర్ క్లాక్ వద్ద ఒక ప్రత్యేక కార్యక్రమం నిర్వహించినట్లు టిడిపి పట్టణ అధ్యక్షులు సక్కూరి ధనుంజయ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రాంతీయ రవాణా అధికారి మురళీమోహన్ మాట్లాడుతూ, "వాహనాలపై జీఎస్టీ పన్ను గతంలో 28 శాతం ఉండేది, ఇప్పుడు అది 18 శాతానికి తగ్గడం వాహన వినియోగదారులకు గొప్ప అవకాశం. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. పన్నులు సక్రమంగా చెల్లించడం ద్వారా దేశ అభివృద్ధికి లో భాగస్వాములు కావాలి," అని తెలిపారు.అలాగే తిరుపతి జీఎస్టీ అసిస్టెంట్ కమిషనర్ నూర్జహాన్ మాట్లాడుతూ, "సూపర్ జీఎస్టీ %-% సూపర్ సేవింగ్స్" పథకంలో భాగంగా జీఎస్టీ శాఖ గత నాలుగు వారాలుగా పలు అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు, మరియు వర్క్‌షాపులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రవాణా శాఖతో కలిసి ఈరోజు ఆటోమొబైల్ డీలర్లు, లాజిస్టిక్స్ రంగ ప్రతినిధులు, ఆటోమొబైల్ అసోసియేషన్ సభ్యులు పాల్గొని ప్రజల్లో పన్ను చెల్లింపు అవగాహన కు సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వాహన తనిఖీ అధికారులు పి. శ్రీనివాసరావు, ఎ. మోహన్ కుమార్, ఇన్చార్జ్ ఎంపీడీవో వెంకటరత్నం, చంద్రగిరి టూ వీలర్ షోరూమ్స్ యజమానులు పాల్గొన్నారు.

## ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సూపర్ జీఎస్టీ

**2.0 తో ప్రతి కుటుంబానికి ఆర్థిక అభివృద్ధి**



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)**జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పై అవగాహన ర్యాలీలో ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్, అధికారులు,కూటమి నేతలు. పాల్గొన్నారు.జీఎస్టీ తగ్గడం ద్వారా ప్రతి కుటుంబానికి ఆర్థిక అభివృద్ధి సాధ్యమవుతుందని ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చొరవతో ఏపీ లో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సూపర్ జీఎస్టీ తో మేలు జరుగుతుందని ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ అన్నారు. ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆదేశాలతో పశ్చిమ నియోజకవర్గం లోని శివాలయం సెంటర్ నుంచి స్వాతి థియేటర్ వరకు సూపర్ జీఎస్టీ ,సూపర్ సేవింగ్స్ పై అవగాహన ర్యాలీని ప్రారంభించారు .ఈ కార్యక్రమానికి ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్, బీజేపీ కార్పొరేటర్ గుడివాడ నరేంద్ర రాఘవ, ఎన్టీఆర్ జిల్లా మీడియా కోఆర్డినేటర్ యేదుపాటి రామయ్య, గద్దె శ్రీనివాస్ జీఎస్టీ అసిస్టెంట్ కమిషనర్ (భవానిపురం) వీ వెంకటేశ్వరరావు అసిస్టెంట్ కమిషనర్ జీఎస్టీ ( పార్క్ రోడ్ ) గద్దె నాగేశ్వరరావు అసిస్టెంట్ కమిషనర్ జీఎస్టి (ఇంద్రకీలాద్రి సర్కిల్) జీవీఎస్ఎన్ మూర్తి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్, సీ గీతాంజలి అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్, యంగ్ ప్రొఫెషనల్ కాకర్ల ప్రేమ్ దీప్ , కూటమి నేతలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన తాజా జీఎస్టీ 2.0 సంస్కరణలతో వ్యాపారాలు సులభతరం అవుతాయని పెట్టుబడులు ఆకర్షణీయంగా మారుతాయన్నారు.పేద, మధ్యతరగతి, రైతులు, మహిళలు, యువతకు రోజువారి జీవితాన్ని మరింత సరళతరం చేస్తుందని ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా వ్యాపారాలు వృద్ధి చెందడానికి దోదపడుతుందన్నారు. అసిస్టెంట్ కమిషనర్ జీఎస్టీ గద్దె నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతులు సామాన్య ప్రజలను దృష్టిలో ఉంచుకొని జీఎస్టీ సంస్కరణలను ప్రధాని నరేంద్ర మోడీ శ్రీకారం చుట్టారని తెలిపారు . జీఎస్టీలో రెండు స్లాబులు మాత్రమే కొనసాగుతాయని ముఖ్యంగా రైతులు, సామాన్య ప్రజలను దృష్టిలో ఉంచుకొని నిర్ణయాలు తీసుకున్నారు. వ్యవసాయం, వైద్య, రంగాలకు ఊరట కలిగించే నిర్ణయాలకు ఆమోదం తెలపడం శుభ పరిణామన్నారు. జీఎస్టీ అసిస్టెంట్ కమిషనర్ గద్దె శ్రీనివాస్ మాట్లాడుతూ కొత్త స్లాబులతో పేదలు, మధ్యతరగతి ప్రజలకు మరింత ఊరట కలుగుతుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల జీఎస్టీ తగ్గింపుతో ఆటోమొబైల్స్, ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్ వస్తువులపై రేట్లు తగ్గాయని ప్రజల్లో విస్తృత అవగాహన కల్పిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో 42 వ డివిజన్ జనసేన పార్టీ అధ్యక్షురాలు తిరుపతి అనూష, ఊర్మిళ నగర్ బీజేపీ మండల అధ్యక్షుడు పగడాల కృష్ణ, టీడీపీ పశ్చిమ వాణిజ్య విభాగ అధ్యక్షులు నెలకుర్తి వెంకటరావు, టీడీపీ ప్రధాన కార్యదర్శి పత్సవ మల్లికార్జున,43 వ డివిజన్ జనసేన అధ్యక్షుడు బొల్లేపల్లి కోటేశ్వరరావు , బీజేపీ నేతలు పైలా సురేష్,భెన్నా భక్తుల సోమేశ్వరరావు , కందుల సుబ్రహ్మణ్యేశ్వరరావు , విశ్వేశ్వరరావు , మొవ్వ విజయ, మేరీ,కూటమి నేతలు, సుజనా మిత్రా కోఆర్డినేటర్లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు .

## ఏఐబిఈ రాస్తున్న విద్యార్థులకు బి బి ఏ ఆధ్వర్యంలో సెమినార్.

**విద్యార్థులకు శుభాకాంక్షలు చెబుతూ "బిబిఎ"ను అభినందించిన న్యాయమూర్తులు**




**విజయవాడ లీగల్,అక్టోబర్ 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఆల్ ఇండియా బార్ ఎగ్జామినేషన్ 20 త్వరలో ఉన్నందున ఏఐబిఈ 20 రాస్తున్న విద్యార్థులకు గురు వారం ది బెజవాడ బార్ అసోసియేషన్ లో ప్రముఖ హైకోర్టు న్యాయవాది అవిర్నేని శ్రీనివాస శ్యాంసుందర్ చే ఏఐబిఈ మీద రెండు గంటల పాటు సెమినార్ నిర్వహించడం జరిగినది. ఈ సెమినార్ క్లి సుమారు 150 మంది విద్యార్థులు హాజరై క్లాస్ విని మెళుకువలను నేర్చుకున్నారు. ఈ సెమినార్ కు హాజరైన విద్యార్థులు అందరూ, విలువైన సమాచారాన్ని అందించారు అంటూ అవిరినేని శ్రీనివాస శ్యాంసుందర్ కి మరియు ఇలాంటి సెమినార్లను నిర్వహిస్తున్న బెజవాడ బార్ అసోసియేషన్ క్లి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి బెజవాడ బార్ అధ్యక్షులు ఎ కె బాష భాష, జనరల్ సెక్రెటరీ కె.వి రంగారావు, వైస్ ప్రెసిడెంట్ పిల్ల శ్రీనివాసరావు లతో పాటు గౌరవ రెండవ అదనపు జిల్లా జడ్జి శ్రీ ఏ సత్యానంద గారు, 12వ అదనపు జిల్లా జడ్జి శ్రీ భాస్కర్ రావు గారు మరియు కమర్షియల్ కోర్టు జడ్జి శ్రీ భూపాల్ రెడ్డి గారు హాజరై ఏఐబిఇ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ చెప్పారు. ఈ సెమినార్ ను నిర్వహించిన అవేర్నేని శ్రీనివాస శ్యామ్ సుందర్ ని మరియు జడ్జి లకు బిబిఏ వారు సగౌరవంగా సన్మానించడం జరిగినది.

## 24న నకిలీ ఎరుకుల సర్టిఫికెట్ల రద్దుపై సెమినార్ ను విజయవంతం చేయాలి

**ఇబ్రహీంపట్నం,అక్టోబర్ 16 (వార్తా ప్రభ ప్రతినిధి):** నకిలీ ఎరుకుల సర్టిఫికెట్ల రద్దుపై ఈ నెల 24న విజయవాడ ప్రెస్ క్లబ్ లో నిర్వహించనున్న సెమినార్ ను విజయవంతం చేయాలని రాష్ట్ర ఎరుకుల సంక్షేమ సంఘం మహిళా అధ్యక్షురాలు, టీడీపీ సీనియర్ నాయకురాలు చినుకుని విజయ గురువారం ఒక ప్రకటనలో కోరారు. ఈ సెమినార్ కు మాజీ ఎస్టీ కమిషన్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే కుంభ రవిబాబు, ప్రముఖ టీడీపీ నాయకుడు, మాజీ ఎస్సీ, ఎస్టీ మెంబర్, గిరిజన నేత కొండారెడ్డి నరహరి, ఏపీ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పొన్నా లక్ష్మణరావు తదితర ఎస్టీ నాయకులు హాజరై ప్రసంగిస్తారని తెలిపారు. ఇందులో ఏ మార్గాల ద్వారా నకిలీ సర్టిఫికెట్లు సంపాదిస్తున్నారు? ఎవరు సిఫార్సులు చేస్తున్నారు? అనే విషయాలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించనున్నట్లు చెప్పారు.

## క్రీడలతో మానసిక శారీరక వికాసం

**డాక్టర్ తమ్మినైనా నారాయణమూర్తి**




**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 16(వార్తా ప్రభ ప్రతినిధి)**స్థానిక జూపూడి నిమ్రా కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో మేరా యువభారత్ మై భారత్ మరియు కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ సంయుక్త ఆధ్వర్యంలో బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ నిర్వహించారు.కేంద్ర యువజన వ్యవహారాలు మరియు క్రీడా మంత్రిత్వ శాఖ మేర యువ భారత్ మై భారత్ ఆధ్వర్యంలో స్థానిక నిమ్రా కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాలలో క్రీడా పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాలలో బాలుర విభాగంలో వాలీబాల్, షాట్ పుట్, పరుగు పందెం, బాలికల విభాగంలో కబాడీ, రన్నింగ్ షార్ట్ పుట్ నిర్వహించారు. ముగింపు సందర్భంగా బహుమతుల కార్యక్రమం ప్రధాన ఉత్సవానికి ముఖ్యఅతిథిగా నిమ్రా విద్యాసంస్థల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ తమ్మినైనా నారాయణమూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు ఆడటం ద్వారా విద్యార్థులలో శారీరిక మానసిక వికాసం పెంపొందుతుందని అన్నారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ అక్బర్ ఖాన్, ఫిజికల్ డైరెక్టర్డాక్టర్ మొహిద్దీన్ సత్తార్ ఖాన్,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ వెంకటేశ్వరరావు,మైభారత్ టీం పాల్గొన్నారు.

## హసనాపురంలో పోషణ మహా కార్యక్రమం



**అనుమసముద్రంపేట అక్టోబర్ 16 (వార్తాప్రభ)** ఏఎస్పేట మండలంలోని హసనాపురం మరియు తెల్లపాడు అంగన్వాడీ కేంద్రంలో పోషణ మహా ఎనిమిదవ రాష్ట్రీయ ప్రోగ్రాం ఘనంగా జరుపబడింది చివరి రోజుగా గురువారం కార్యక్రమంలో పిల్లల ఊబకాయం గురించి తెలియజేయడం జరిగినది. పిల్లలకు పౌష్టికాహారం లోపించిన రక్తంలో హిమోగ్లోబిన్ శాతం తగ్గిన పిల్లలకు ఊబకాయం వస్తుందని తెలియజేయడమైనది పిల్లలు తినే ఆహారంలో ఉప్పు చక్కెర నూనెలు వంటి పదార్థాలు తక్కువగా వాడాలని మరియు పిల్లలకి బయట ఆహారం అనగా కేకులు పిజ్జాలు బర్గర్లు ఐస్ క్రీములు కూల్డ్రింకులు వంటి హానికరమైన పదార్థాలను తినిపించరాదని బిస్కెట్లు కురుకురే పాకెట్స్ వంటి వాటిల్లో మైదా ఉండటం వల్ల వారి ఆరోగ్యం దెబ్బతింటుందని తెలియజేయడం జరిగినది. ఇందుకు వాళ్ళు ఆరోగ్యంగా ఉండాలంటే చిరుధాన్యాలతో చేసుకొనే ఆహారం తినిపించాలని తెలియజేయడం జరిగింది. పిల్లలను అంగన్వాడీ కేంద్రంలో చేర్పించడం వల్ల పూర్వ ప్రాథమిక విద్యతో పాటు వారికి రోజుకు ఒక గుడ్డు మరియు 100 మిల్లీమీటర్ల పాలు ఇవ్వటం జరుగుతుంది దానితోపాటు అనుబంధ ఆహారం ఇవ్వడం జరుగుతుంది.దీనివల్ల పిల్లలు కొద్ది వరకు పౌష్టికాహార లోపం నుంచి తగ్గించ గలుగుతారు ఈ కార్యక్రమమునకు ఏఎస్ పేట సూపర్వైజర్ డి.శ్రీదేవి మరియు కనుమ సముద్రం సూపర్వైజర్ జి.కస్తూరి మరియు అంగన్వాడీ కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పందుల బెడద నుండి ఆదూరుపల్లి విముక్తి

**ఎస్సై హెచ్చరికతో పందులను తరలించిన పందుల యజమానులు**

**చేజర్ల అక్టోబర్ 16 (వార్తాప్రభ)** మండలంలోని ఆదురుపల్లిలో పందుల బెడద కారణంగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని పంచాయతీ సెక్రటరీ రఫీ ఇటీవల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.ఈ మేరకు ఎస్సై తిరుమలరావు పందుల పెంపకం దారులను తీవ్రంగా హెచ్చరించారు.పందులు బస్టాండ్ వద్ద రోడ్లపై స్వేచ్ఛగా తిరుగుతుండడం స్వయంగా ఎస్ఐ పరిశీలించారు.సంబంధిత పందుల యజమానులకు ఎస్సై జె తిరుమలరావు ఫోన్ చేసి పందులను గ్రామం బయటకు తరలించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించడంతో గురువారం పెంపకందారులు గ్రామంలోని పందులను పట్టుకొని గ్రామం బయటకు తరలించారు.



# కల్తీ మద్యం కేసులో జోగి రమేష్ డైవర్ట్ పాలిటిక్స్ వాడుతున్నాడు-టీడీపీ నాయకులు



**జి.కొండూరు అక్టోబర్ 16 :(వార్తా ప్రభ ప్రతినిధి):**కల్తీ మద్యం కేసులో ఇరుక్కు పోతానేమోనని భయపడి జోగి రమేష్ డైవర్ట్ పాలిటిక్స్ మొదలుపెట్టాడని తెలుగుదేశం పార్టీ జి.కొండూరు మండల కమిటీ నాయకులు వెల్లడించారు. ప్రెస్ మీట్ లో ఎదుటి వ్యక్తులను గౌరవించలేని సంస్కారహీనులు టీడీపీ ని చిల్లర పార్టీ అని, చెల్లని నాయకులని ప్రస్తావించడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని స్థానిక వైసీపీ నాయకులపై టీడీపీ నాయకులు మండిపడ్డారు.జి.కొండూరు టీడీపీ కార్యాలయంలో గురువారం సాయంత్రం ఆ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యం లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలువురు నాయకులు వైసీపీ నాయకులు చేసిన ఆరోపణలను తిప్పి కొట్టారు.

**కులాన్ని అడ్డం పెట్టుకొని లబ్ధి పొందడం జోగి రమేష్ నైజం- పటాపంచల నరసింహారావు**

కులాన్ని అడ్డం పెట్టుకొని లబ్ధి పొందడం జోగి రమేష్ నైజం అని టీడీపీ సీనియర్ నాయకులు పటాపంచల నరసింహారావు ఆరోపించారు.జోగిపై ఎలిగేషన్లు వచ్చినప్పుడు కులాలను రెచ్చగొట్టడం, అల్లర్లు సృష్టించే ప్రయత్నం చేస్తారని అన్నారు.

**ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ దగ్గర మీ చిల్లర వ్యవహారం అందరికీ తెలుసు: -మంగళంపాటి వెంకటేశ్వరరావు** ప్రెస్ మీట్ లో వైసీపీ మండల అధ్యక్షుడు జడ రాంబాబు మాట్లాడుతూ టీడీపీ చిల్లర పార్టీ అని, చెల్లని నాయకులని మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. చిల్లర పార్టీ ఎవరిదో,చెల్లని నాయకులు ఎవరో ప్రజలకు తెలుసన్నారు. వైసీపీ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు వసంత కృష్ణ ప్రసాద్ దగ్గర పిల్లల చదువుల కోసం చేతులు కట్టుకొని చిల్లర కోసం ఎదురు చూసింది,అలాగే శుభకార్యాలు, ఎవరైన చనిపోతే ఎమ్మెల్యే దగ్గర డబ్బులు తీసుకున్నది తెలుసని ఎవరివి చిల్లర బతుకులో తెలుసన్నారు. ప్రెస్ మీట్ లో మాట్లాడేటప్పుడు ఎదుటి వ్యక్తుల్ని గౌరవించడం నేర్చుకోవాలని, టీడీపీ నాయకులు,కార్యకర్తలను చులకన చేసి మాట్లాడితే దానికి తగ్గా ఫలితాన్ని అనుభవిస్తారని, విజ్ఞతతో మెలగాలని మంగళం పాటి వెంకటేశ్వరరావు హితవుపలికారు.

**కల్తీ మద్యం ఎవరు తయారు చేసింది అంతా బయటకు వస్తుంది:మాదు ఆంజనేయులు** కల్తీ మద్యం ఎవరు తయారు చేశారు అంతా బయటకు వస్తుందని, దొడ్డి దారిన మద్యం అమ్మింది ఎవరో కూడా తెలుసని మధు ఆంజనేయులు అన్నారు. చంద్రబాబు విజనరీ ఉన్న నాయకుడని, ఆయనకు ప్రపంచవ్యాప్తంగా ఎంతో పేరు ఉందన్నారు. జే బ్రాండ్లు అమ్మి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడింది మర్చిపోతే ఎలా అని ప్రశ్నించారు.

**వసంత నిజాయితీపరుడు కాబట్టే 42 వేలకు పైగా ఓట్లతో గెలుపొందారు:వుయ్యూరు** నిజాయితీపరుడు కాబట్టే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ మైలవరం నియోజకవర్గం నుంచి రెండవ సారి పోటీ చేసి 42 వేలకుపైగా ఓట్లతో గెలుపొందారని ఏం సీ మాజీ చైర్మన్ ఉయ్యూరు వెంకట నరసింహారావు గుర్తు చేశారు. వసంత నిజాయితీని చూసి వైసీపీ నాయకులు కూడా ఎమ్మెల్యేకి ఓట్లు వేశారని అన్నారు.

**సిట్ దర్యాప్తు జరుగుతుంది.జోగికి ఇక శ్రీకృష్ణ జన్మ స్థలమే : లంక నాగేశ్వరరావు** కల్తీ మద్యం పై సిట్ దర్యాప్తు జరుగుతుందని, ఇక జోగి రమేష్ కి శ్రీకృష్ణ జన్మస్థలానికి వెళ్ళక తప్పదని టీడీపీ జి.కొండూరు మండల ప్రధాన కార్యదర్శి లంక నాగేశ్వరరావు అన్నారు. కల్తీ మద్యం కేసులో మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్,పోసాని కోటేశ్వరరావు, అలాగే నారా లోకేసులపై తప్పుడు ప్రచారం చేస్తున్న జోగి రమేష్ అరెస్టు అయ్యే రోజులు దగ్గర పడ్డాయని నాగేశ్వరరావు పేర్కొన్నారు. అలాగే టిడిపి మండల మాజీ అధ్యక్షులు పజ్జూరు రవికుమార్ (వెంకయ్య) వైసీపీ నేతలపై మండిపడ్డారు.ఈ సమావేశంలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు వేములకొండ వెంకటేశ్వరరావు,

గ్రామ పార్టీ అధ్యక్షులు పజ్జూరు విజయ్, మండల పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి లంక రామకృష్ణ వరప్రసాద్,బొర్రా అశోక్,జి.కొండూరు సొసైటీ చైర్ పర్సన్ పజ్జూరు శ్రీనివాసరావు, ఉమ్మడి వెంకటస్వామి, చందా చిన నాగయ్య, చల్లా ప్రభాకర్, శీలం శేషురెడ్డి,రామిశెట్టి శ్రీనివాసరావు,బేతపూడి ఏసు,గాలి శ్రీనివాస రావు,ఉమ్మడి శ్రీనివాసరావు, కలేకూరి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బాలికల బంగారు భవితకు బాసటగా నిలుద్దాం

**- వివక్ష లేని వాతావరణంలో విద్య, సమాన అవకాశాల కల్పనకు కృషిచేద్దాం - జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**





**విజయవాడ, అక్టోబర్ 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)**బాలికలకు సమాన అవకాశాలు, నాణ్యమైన విద్య, ఆరోగ్య సేవలు అందించడంతో పాటు వారు అన్ని విధాలా అభివృద్ధి చెందేందుకు సమష్టిగా కృషిచేద్దామని, వారి బంగారు భవితకు బాసటగా నిలుద్దామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులతో అన్నారు.అంతర్జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వం, పెయింటింగ్ తదితర విభాగాల్లో పోటీలు నిర్వహించగా వీటిలో విజేతలుగా నిలిచిన వారికి గురువారం కలెక్టరేట్‌లో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ అధికారులతో కలిసి పతకాలు, బహుమతులు ప్రదానం చేశారు. బాలికలకు శుభాకాంక్షలు తెలియజేసి.. బాగా చదువుకొని కెరీర్‌లో ఉన్నతంగా ఎదగాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ప్రతి బాలికకు సమానత్వం, సరైన అవకాశాలు కల్పించడం ద్వారా ఉన్నత స్థానాలకు ఎదుగుతారన్నారు. అత్యున్నత స్థానంలో ఉన్న గౌరవ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, వివిధ రంగాల్లో రాణిస్తున్న మహిళామణులను ఉదాహరిస్తూ ఇలాంటి గొప్ప వ్యక్తులను స్ఫూర్తిగా తీసుకొని ప్రభుత్వ కార్యక్రమాలు, పథకాలను సద్వినియోగం చేసుకొని జీవితంలో ఎదగాలని బాలికలకు సూచించారు. అదేవిధంగా వివక్ష, బాల్య వివాహాలు, హింస వంటి వాటికి అడ్డుకట్ట వేసేందుకు సమన్వయ శాఖల అధికారులు, సిబ్బంది కలిసికట్టుగా కృషిచేయాలని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, జిల్లా శిశు సంక్షేమ, సాధికారత అధికారిణి షేక్ రుక్సానా సుల్తానా బేగం, డీఈవో యూవీ సుబ్బారావు, సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ రజనీ కుమారి, డా. జె.ఇందుమతి, డాక్టర్ మాధవి, గైడ్ టీచర్స్, విద్యార్థులు, తల్లిదండ్రులు, వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## షార్ట్ సర్క్యూట్ తో ఇన్ కేబుల్ పరికరాల దగ్ధం బాధాకరం

**వేములవాడ, అక్టోబర్ 16::(వార్తా ప్రభ ప్రతినిధి)** వేములవాడ పట్టణంలోని ఇన్ కేబుల్, ఎస్ఆర్ఆర్కార్యాలయంలో గురువారంషార్ట్ సర్క్యూట్ ద్వారా పరికరాలు దగ్ధం కాగా, బీజేపీ సీనియర్ నాయకులు ప్రతాప రామకృష్ణ, పట్టణ బిజెపి అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్ లు పరిశీలించారు. వారు మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ అన్ని రకాల వార్తలను ప్రజల వద్దకు చేరవేసే గొప్ప పాత్ర మీడియా ప్రతినిధులది అన్నారు.

## ఏసీబీ కోర్టులో మద్యం కేసు నిందితుల పిటిషన్ : విచారణ వాయిదా

**విజయవాడ, అక్టోబర్ 16 :(వార్తా ప్రభ ప్రతినిధి):**లిక్కర్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. బెయిల్ కోసం నిందితులు ఏసీబీ కోర్టును ఆశ్రయించారు. ఇరువర్గాల వాదనలు విన్న ధర్మాసనం విచారణను వాయిదా వేసింది. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో జరిగిన మద్యం అమ్మకాల్లో జరిగిన అవకతవకలపై ప్రస్తుత కూటమి ప్రభుత్వం కేసు నమోదు చేసి నిందితులను అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. అయితే ఈ కేసు నిందితులు రాజ్ కేసిరెడ్డి , సజ్జల శ్రీధర్ రెడ్డి బెయిల్ ఇవ్వాలని కోర్టుతూ ఏసీబీ కోర్టు లో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్పై విచారణ చేపట్టిన ధర్మాసనం ఇరువర్గాల వాదనలు విన్న తర్వాత విచారణను శుక్రవారానికి వాయిదా వేసింది. మద్య కేసు నిందితుల తరపున పొన్నవోలు సుధాకర్ వాదనలు వినిపించగా ప్రభుత్వం తరపున నాయవాది సిద్ధార్థ్ లుద్రా వాదనలు వినిపించారు.

# ప్రజలు అందరూ పరిశుభ్రమైన నీటినే త్రాగాలి



**కిర్లంపూడి అక్టోబర్ 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కిర్లంపూడి మండలం ఆరోగ్యం కాపాడుకోవాలంటే ప్రతి ఒక్కరూ మంచి నీటినే తాగాలని కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతు నవీన్ కుమార్ అన్నారు . ఎస్ తిమ్మాపురం గ్రామ శివారన ప్రధాన రహదారి పక్కన శ్రీప్రపుళ్ళ అన్నపూర్ణ సమేత భద్రాద్రి రామలింగేశ్వర వాటర్ ప్లాంట్ ను గురువారం ఆయన నిర్మాణదాత బావిశెట్టి గణపతి చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు. గ్రామ సర్పంచ్ మందేటి వీరలక్ష్మి పెద్దిరాజు కిర్లంపూడి టిడిపి మండలాధ్యక్షుడు వీరం రెడ్డి కాశీబాబు అధ్యక్షతన జరిపించారు వీరవరం సొసైటీ డైరెక్టర్ నామసాని తాసు కాసుల సోము నారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. గండికోట నాగేశ్వరరావు, మందేటి ముంగర్లయ్య పురం ,హరీష్ ,రాజాల ప్రకాశం, కొమ్మర్తి మూర్తి ,గాది దుర్గబాబు , తాటిపర్తి, అప్పన్న, పేరూరి చిట్టిబాబు పర్యవేక్షణలో ఈ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఏర్పాటుచేసిన బహిరంగ సభలో జ్యోతుల నవీన్ కుమార్ సభను ఉద్దేశించి మాట్లాడుతూ తన సొంత నిధులతో గ్రామానికి సేవ చేయడంతో ప్రజలకు త్రాగునీరు అందించాలని ఉద్దేశంతో ముందుకు వచ్చిన బాబిశెట్టి గణపతిని ఆయన ఈ సందర్భంగా అభినందించారు. గత ప్రభుత్వం తప్పిదం వలన మన జలజీవన్ మిషన్ ద్వారా ఇచ్చే త్రాగునీరు పనులు నిలిచిపోయాయని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విద్యాశాఖ మంత్రి లోకేష్ చొరవతో అతి త్వరలో ఆ పనులు ప్రారంభించబోతున్నామన్నారు. మంచి ఆలోచనలతో ప్రజల అవసరాలు తీర్చే వారికి ఆ దేవుడు ఆశీస్సులు ఎల్లప్పుడూ అండగా నిండుగా ఉంటాయన్నారు.**వైసిపి నుంచి టిడిపిలో కి చేరికలు** వైసిపిలో వాలంటరిగా పని చేసిన వారు గండికోట రాంబాబు, ధనకొండ శ్రీనివాస్, మరి కొందరు టిడిపిలో కి చేరగా వారికి నవీన్ కుమార్ టిడిపి కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

# జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖలో ఉద్యోగాల భర్తీ

**- ఈ నెల 22వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలి**

**- జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ, సాధికారత అధికారి షేక్ రుక్సానా సుల్తానా బేగం**

**విజయవాడ, అక్టోబర్ 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎన్టీఆర్ జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో విజయవాడలో నడుస్తున్న ఇంటిగ్రేటెడ్ చైల్డ్ ప్రొటెక్షన్ స్కీమ్ (ఐసీపీఎస్), ఎస్ఏఏ, చిల్డ్రన్ హోమ్స్‌లో కాంట్రాక్టు లేదా అవుట్ సోర్సింగ్ పద్ధతిపై పనిచేసేందుకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ, సాధికారత అధికారిణి షేక్ రుక్సానా సుల్తానా బేగం గురువారం ఓ ప్రకటనలో తెలిపారు.అకౌంటెంట్, అసిస్టెంట్ కమ్ డేటా ఎంట్రీ ఆపరేటర్, పార్ట్ టైమ్ డాక్టర్, చౌకీదారు కం నైట్ వాచ్ విమెన్, ఎడ్యుకేటర్ పార్ట్ టైం, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ మ్యూజిక్ టీచర్ పార్ట్ టైం, పీటీ ఇన్స్ట్రక్టర్ కమ్ యోగా టీచర్ పార్ట్ టైం, కుక్, హెల్పర్, హౌస్ కీపర్, హెల్పర్ కమ్ నైట్ వాచ్ విమెన్ పోస్టులకు స్థానిక అర్హులైన 18 - 42 ఏళ్ల వయసున్న మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు అయిదేళ్లు, దివ్యాంగులకు పదేళ్ల వయసు సడలింపు ఉంటుందన్నారు. ntr.ap.gov.in నుండి దరఖాస్తులు డౌన్లోడు చేసుకొని పూర్తిచేసిన అన్ని ధ్రువపత్రాల నకళ్లను గజిటెడ్ అధికారిచే అటెస్ట్ చేయించి దరఖాస్తులను ఈ నెల 22వ తేదీ సాయంత్రం 5 గంటలులోగా జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ మరియు సాధికారత అధికారిణి వారి కార్యాలయం, డోర్ నెంబర్ 6-93, కార్మెల్ చర్చి ఎదురురోడ్, కానూరు, విజయవాడ వారి కార్యాలయానికి అభ్యర్థులు స్వయంగా సమర్పించాలని జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ, సాధికారత అధికారిణి షేక్ రుక్సానా సుల్తానా బేగం తెలిపారు.

# ఘనంగా హజరత్ మహబూబ్ సుభాని గార్మి దావత్ వేడుక

**గార్మి వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి వెల్లంపల్లి**





**విజయవాడ పశ్చిమ , అక్టోబర్ 16 (వార్తా ప్రభ ప్రతినిధి):** మహబూబ్ సుభాని జండా చెట్టు దర్గా వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ ఆధ్వర్యంలో హజ్రత్ మహబూబ్ సుభాని గార్మికి దావత్ కార్యక్రమం వించి పేటలోని జండా చెట్టు దగ్గర గురువారం రాత్రి వేడుకగా జరిగింది. ఈ దావత్ కార్యక్రమంలో మాజీమంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా పాల్గొని దావత్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వెలంపల్లికి కమిటీ వారు ఘనంగా స్వాగతం పలికి పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా వెల్లంపల్లి మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా జండా చెట్టు కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా గార్మి వేడుకలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. అలాగే ప్రజలందరిపై అల్లా ఆశీస్సులు ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు షేక్ బాషి మాట్లాడుతూ ఎంతో మహిమగల హజరత్ మహబూబ్ సుభాని బాబాగారి ఆశీస్సులతో ప్రతి ఏటా ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని చెప్పారు. అన్ని దానాల్లో కల్లా అన్నదానం మిన్న అని చెప్పిన బాబాగారి ఆశయాలు మేరకు తాము ప్రతి ఏటా దావత్ ఇస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ తమీం అన్సారి, ట్రెజరర్ బాలరాజు వెంకట రమేష్ , అతీక్, కమిటీ సభ్యులు, పెద్ద సంఖ్యలో స్థానికులు పాల్గొన్నారు.

## జాతీయ, అంతర్జాతీయ క్రీడా పోటీలకు ఫెడరేషన్లకు ప్రభుత్వ సహకారం - మంత్రి వాకిటి శ్రీహరి





**హైదరాబాద్, అక్టోబర్ 16 (వార్తా ప్రభ ప్రతినిధి)**తెలంగాణ రాష్ట్రంలో జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడా పోటీలను నిర్వహించేందుకు ముందుకు వచ్చే క్రీడా ఫెడరేషన్లకు రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందజేస్తుందని రాష్ట్ర క్రీడలు మరియు యువజన సేవల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు.2026 ఉమెన్స్ హాకీ వరల్డ్ కప్ క్వాలిఫయర్ టోర్నమెంట్‌ను హైదరాబాద్‌లో నిర్వహించే అవకాశాలపై మరియు సౌకర్యాలపై పరిశీలన కోసం వచ్చిన హాకీ ఇండియా ప్రతినిధులు ఈరోజు మంత్రిని ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా మంత్రి వారిని సన్మానించి, తెలంగాణలో క్రీడలకు ప్రభుత్వం ఇచ్చే ప్రాధాన్యతను వివరించారు.హైదరాబాద్‌లో అంతర్జాతీయ పోటీల నిర్వహణకు తగిన సదుపాయాలు, మౌలిక వసతులు ఉన్నాయని మంత్రి పేర్కొన్నారు. “రాష్ట్ర ప్రభుత్వం క్రీడా అభివృద్ధి పట్ల కట్టుబడి ఉంది. జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీలు జరిగేలా అన్ని విధాల సహకారం అందిస్తాం,” అని ఆయన తెలిపారు.తదుపరి, హాకీ ఇండియా ప్రతినిధులు గచ్చిబౌలి మరియు బేగంపేట హాకీ స్టేడియాలను పరిశీలించారు. గచ్చిబౌలి స్టేడియంలోని సదుపాయాలు పట్ల వారు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ వేదికను ఉమెన్స్ వరల్డ్ కప్ క్వాలిఫయర్ పోటీలకు అనుకూలంగా గుర్తించారు. అయితే, కొంత పునర్నిర్మాణం మరియు రిపేర్ పనులు అవసరమని సూచించారు.ఫిబ్రవరి 28 నుండి మార్చి 15 మధ్య కాలంలో ఈ పోటీలు జరిగే అవకాశముంది. ఇందుకోసం చేపట్టాల్సిన పనులపై హాకీ ఫెడరేషన్ ప్రతినిధులు, స్పోర్ట్స్ అథారిటీ అధికారులు సమావేశమై చర్చించారు. వీటిపై నివేదిక సిద్ధం చేసి, ప్రభుత్వ అనుమతి వచ్చిన వెంటనే పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అథారిటీ వైస్ చైర్మన్ %డ% మేనేజింగ్ డైరెక్టర్ డా. ఏ. సోనీ బాలాదేవి, హాకీ ఇండియా సెక్రటరీ జనరల్ బోలా నాథ్ సింగ్, కోశాధికారి శేఖర్ జై మనోహరన్, డైరెక్టర్ జనరల్ వి.ఎస్.ఎం. ఆర్.కె. శ్రీవాత్సవ, డైరెక్టర్ బి.ఎన్. భూషణ్ విక్రమ్ పాల్, తెలంగాణ హాకీ అసోసియేషన్ కార్యదర్శి బీమ్ సింగ్, కోశాధికారి కళ్యాణి, స్పోర్ట్స్ అథారిటీ డిప్యూటీ డైరెక్టర్లు, ఇంజనీరింగ్ విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మరోసారి ఏఎన్నార్ బార్ లో ఎక్సైజ్ శాఖ సోదాలు



**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 16(వార్తా ప్రభ ప్రతినిధి):**నకిలీ మద్యం కేసు ప్రధాన నిందితుడు అద్దేపల్లి జనార్ధన్ కు చెందిన ఇబ్రహీంపట్నం ఏ ఎన్ ఆర్ బార్ లో ఎక్సైజ్ శాఖ అధికారులు గురువారం మరోసారి సోదరులు నిర్వహించారు. గతంలో సోదాలు జరిపిబార్ మూతవేసిన బార్ లోపల ఎం దొరకలేదని వివరణ ఇచ్చారు ఎక్సైజ్ శాఖ అధికారులు. ఇప్పుడు మరోసారి సోదాలు చేయడం సంచలనంగా మారింది.

## అక్టోబర్ 17 నుంచి ఖరీఫ్ ధాన్యం సేకరణ

**విజయవాడ, అక్టోబర్ 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఈ సంవత్సరపు ఖరీఫ్ సీజన్‌లో ఎన్టీఆర్ జిల్లాలో మొత్తం 3,59,733 మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అవుతుందని అంచనా. ఇందులో సుమారు 3,03,154 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని జిల్లా పరిధిలో ఏర్పాటు చేసిన 159 రైతు సేవా కేంద్రాల ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేయనుంది.జిల్లాలోని అన్ని 159 రైతు సేవా కేంద్రాలు అక్టోబర్ 17వ తేదీ శుక్రవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ.. తిరువూరు మండలంలోని మునకుల్ల రైతు సేవా కేంద్రాన్ని అధికారికంగా ప్రారంభించనున్నారు.రైతులు తమ ధాన్యాన్ని విక్రయించేందుకు రైతు సేవా కేంద్రాలను వినియోగించుకొని, మద్దతు ధర పొందవలసిందిగా జిల్లా పౌర సరఫరాల శాఖ మ్యానేజర్ టీవీ సతీష్ ఓ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

### అనంతపురం జిల్లా గ్రామీణ విలేఖరులకు ఈ నెల 17,18 తేదీల్లో పునశ్చరణ తరగతులు.

**అనంతపురం జిల్లా ‘రాయదుర్గం’ లో సి.ఆర్.మీడియా అకాడమీ ఆధ్వర్యంలో తరగతులు నిర్వహణ.**

**-సి.ఆర్.మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్.**

**విజయవాడ, అక్టోబర్ 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)**సి.ఆర్.మీడియా అకాడమీ ఆధ్వర్యంలో అనంతపురం జిల్లా గ్రామీణ విలేఖరులకు రెండు రోజుల పాటు పునశ్చరణ తరగతులు నిర్వహిస్తున్నట్లు అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. అనంతపురం జిల్లా ‘రాయదుర్గం’ లో ఈ తరగతులు ఈ నెల 17,18 తేదీల్లో చేపట్టేందుకు అన్ని యేర్పాట్లు పూర్తిచేశామని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ ఈ తరగతులను ప్రారంభిస్తారని, ఆయన తెలిపారు. అనుభవజ్ఞులైన పాత్రికేయ ప్రముఖుల ద్వారా వివిధ అంశాలపై గ్రామీణ విలేఖరులకు తరగతులు నిర్వహిస్తున్నామని తెలిపారు. తొలి రోజు ఉదయం ఆంధ్ర జ్యోతి అనంతపురం ఎడిషన్ ఇంఛార్జి విజయభాస్కర్ గ్రామీణ రిపోర్టింగ్ లో మెళుకువలు, విలేఖరుల నుంచి డెస్క్ ఏమి కోరుకుంటుంది అనే అంశాల పై ప్రసంగిస్తారు. మధ్యాహ్నం తరగతుల్లో హైదరాబాద్ కు చెందిన ఇంగ్లీష్,విదేశీ భాషల యూనివర్సిటీ జర్నలిజం విభాగ అధిపతి డా. కె. రాజారాం “డెవలప్ మెంట్ జర్నలిజం” పై ప్రసంగిస్తారు. అనంతరం “కృత్రిమ మేధ” (ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్) అంశం పై సీనియర్ జర్నలిస్ట్ విజయకుమార్ కుర్రా ప్రసంగిస్తారు. రెండవరోజు “క్రైమ్ రిపోర్టింగ్” పై ఆంధ్రజ్యోతి డిప్యూటీ చీఫ్ రిపోర్టర్ శ్రీశైలం రమేష్ ప్రసంగిస్తారు. అనంతరం సీనియర్ జర్నలిస్ట్ ఏ. రాఘవ శర్మ “పత్రికా భాష” అంశం పై ప్రసంగిస్తారు. అనంతరం 99టి.వి. చీఫ్ ఎడిటర్ తోట భావన్నారాయణ “గ్రామీణ వార్తలు - ఎలెక్ట్రానిక్ మీడియా” అంశం పై ప్రసంగిస్తారు. పునశ్చరణ తరగతుల ముగింపు ఉత్సవంలో ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు ముఖ్య అతిధిగా పాల్గొంటారు.

## అంగన్వాడి కేంద్రాలకు రూ. 156 కోట్లు విడుదల

**హైదరాబాద్ :అక్టోబర్ 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రాష్ట్రంలోని అంగన్వాడీ కేంద్రాలకు పోషకాహార పథకం కింద సరఫరా చేసిన వస్తువుల బిల్లుల కోసం అవసరమైన నిధులను ఆర్థిక శాఖ విడుదల చేసింది. తెలంగాణ రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లాల వారీగా వస్తువులు, కూరగాయలు, గ్యాస్ సరఫరాలు, ఇంటి అద్దెల వంటి ఖర్చుల కోసం మొత్తం రూ. 156 కోట్లను ఆర్థిక శాఖ విడుదల చేసినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో, ఖర్చులకు సంబంధించిన అన్ని బిల్లులను వెంటనే సమర్పించాల్సిందిగా మహిళా శిశు సంక్షేమ శాఖ డైరెక్టరేట్ అన్ని జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. రాబోయే రెండు రోజుల్లోపు అన్ని జిల్లాలు తమ బిల్లులను ఆన్‌లైన్ ద్వారా సమర్పించాలని ఆదేశాల్లో పేర్కొంది.

### రూ. 200 కోట్లతో అమరావతిలో 4 స్టార్ దసపల్లా హోటల్ : ఉత్తర్వులు జారీ

**విజయవాడ ,అక్టోబర్ 16 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రాజధాని అమరావతిలో పెట్టుబడులు పెట్టేందుకు హోటల్ దసపల్లా గ్రూపు ముందుకు వచ్చింది. రూ. 200 కోట్లతో 4 స్టార్ హోటల్ నిర్మించాలని దసపల్లా అమరావతి హోటల్స్ ప్రైవేట్ లిమిటెడ్ నిర్ణయించింది. ఈ మేరకు ప్రభుత్వంతో చర్చలు జరిపింది. ఇందుకు సానుకూలంగా స్పందన రావడంతో హోటల్ నిర్మాణం చేపట్టేందుకు రెడీ అయింది. ఈ దసపల్లా హోటల్ నిర్మాణంతో 400 మంది స్థానికులకు ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. పదేళ్ల పాటు రాష్ట్ర పన్నులు ,స్టాంప్ డ్యూటీ 100 శాతం తిరిగి చెల్లించాలని నిర్ణయం తీసుకుంది. పరిశ్రమల తరహాలో విద్యుత్ చార్జీలు విధింపు ,5 ఏళ్లకు విద్యుత్ సుంకం తిరిగి చెల్లించాలని నిర్ణయం తీసుకోవడంతో పాటు టూరిజం పాలసీ 2024-29 ప్రకారం పలు రాయితీలు ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు పర్యాటక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ ఉత్తర్వులు జారీ చేశారు.

### బాధిత కుటుంబాలకు చెల్మెడ పరామర్శ

**కథలాపూర్, అక్టోబర్ 17: :(వార్తా ప్రభ ప్రతినిధి)** కథలాపూర్ మండల కేంద్రంలో ఇటీవల మరణించిన సురకంటి సత్తమ్మ, రెక్కల భూదవ్వ, చింతకుంట బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు వంగ రవీందర్ తండ్రి వంగ రాజం ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు గురువారం పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# జోగి రమేష్ పై ఫేక్ ఐడి లు సృష్టించడం వసంత కృష్ణ ప్రసాద్ కుట్రలో భాగమే-వైసీపీ నేతలు

● ఉమా ను జైలుకు పంపించినట్టే జోగి రమేష్ ను కూడా జైలుకు పంపించాని చూస్తున్న వసంత -జడ రాంబాబు ● నారా వారి సారా ఏరులై పారుతోందని జోగి రమేష్ చెప్పడం తప్పా...? -మందా జక్రి ● నాడు ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ ను వీరప్పన్ అన్న వారే...నేడు వేదాలు వల్లిస్తున్నారు-మాధవి

● తప్పుని తప్పు అని చెబితే... అక్రమ కేసులు పెడతారా....? - ఎంపీపీ లక్ష్మీ తిరుపతమ్మ



**జి.కొండూరు,అక్టోబరు 16 (వార్తాప్రభ) :** జోగి రమేష్ పై ఫేక్ ఐడి లు సృష్టించి అరెస్టు చేయాలని ప్రయత్నాలు చేయడం చూస్తుంటే ఇదంతా ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ కుట్రలో భాగమేనని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జి.కొండూరు మండల కమిటీ నాయకులు అన్నారు.వైసీపీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీ వేములకొండ సాంబశివరావు నివాస గృహంలో వైసీపీ జి.కొండూరు మండల అధ్యక్షుడు జడ రాంబాబు ఆ పార్టీ నాయకులతో కలిసి గురువారం విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు.కూటమి నాయకులు జోగి రమేష్ పై చేస్తున్న అసత్య ఆరోపణలను వైసీపీ నాయకులు తీవ్రంగా ఖండించారు. నకిలీ మద్యం కుంభకోణంలో వాస్తవాలు బయటపడాలంటే సిబిఐ చేత విచారణ జరిపించాలని వారు డిమాండ్ చేశారు. మరోవైపు గౌరవప్రదమైన పదవిలో ఉన్న ఇందిరా ప్రియదర్శిని మాజీ మంత్రి జోగి రమేష్ ను వలగర భాషలో మాట్లాడడాన్ని వైసీపీ విభాగం జి.కొండూరు మండల మహిళా అధ్యక్షురాలు రాజాపు మాధవి తీవ్రంగా ఖండించారు.మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గురించి మాట్లాడే అర్హత ఇందిరా ప్రియదర్శిని కి ఉందా....?అని ప్రశ్నించారు.విలేకరుల సమావేశంలో వైసీపీ నాయకులు ఒక్కొక్కరిగా మాట్లాడారు.

**ఉమాను జైలుకు పంపించినట్టే జోగి రమేష్ ను కూడా జైలుకు పంపాలని చూస్తున్నారు -జడ రాంబాబు**

వైసీపీ ప్రభుత్వం హయాంలో మైలవరం నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఉన్న వసంత కృష్ణ ప్రసాద్ అప్పట్లో ప్రతిపక్ష దేవినేని ఉమాను ఎలాగైతే జైలుకు పంపించారో అదే విధంగా జోగి రమేష్ ని కూడా ఫేక్ ఐడీలు సృష్టించి జైలుకు పంపించాలని కుట్రబూనుతున్నారని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జి.కొండూరు మండల అధ్యక్షుడు జడ రాంబాబు ఆరోపించారు.దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.ఇప్పటికైనా కల్తీ మద్యం కుంభకోణం కేసును సిబిఐ కి అప్పగించాలని జడ రాంబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**నారావారి సారా ఏరులై పారుతోందని జోగి రమేష్ చెప్పడం తప్పా...? -మందా జక్రి**

కల్తీ మద్యంతో కూటమి ప్రభుత్వం పేద ప్రజల జీవితాలతో ఆడుకుంటుందని, రాష్ట్రంలో నారావారి సారా ఏరులై పారుతోందని జోగి రమేష్ చెప్పడం తప్పా అని జి.కొండూరు మండలం జడ్పిటిసి మందా జక్రధరరావు ప్రశ్నించారు.జోగి రమేష్ కేసులకు భయపడే వ్యక్తి కాదన్నారు.గతంలో కూడా జోగి రమేష్ ని అరెస్టు చేయాలని ఎంతో ప్రయత్నించారని అయినా కుదరలేదన్నారు. న్యాయస్థానమే జోగి రమేష్ ను కాపాడిందని జక్రి వెల్లడించారు. ఈ మైలవరం నియోజకవర్గంలో ప్రెస్ మీట్ లు పెట్టే నాయకులు అందరూ కూడా వసంత కృష్ణ ప్రసాద్ ను తిట్టినవారేనని తెలిపారు.బడుగు బలహీన వర్గాలకు జోగి రమేష్ ఎంతో మేలు చేశారని, జోగి రమేష్ అంచెలంచలుగా ఎదిగిన వ్యక్తి అని, నేడు జోగి రమేష్ ని విమర్శిస్తున్న వారే నాడు వసంత ను విమర్శించారని ఈ విషయాన్ని కూటమి నాయకులు గుర్తు చేసుకో వాలని హితవు పలికారు.అధికారంలో ఉన్నారు కదా...నకిలీ మద్యం కేసులో అసలు సూత్రధారు లు ఎవరో తేల్చండని పేర్కొన్నారు. ఈ కల్తీ మద్యంతో ఎంతో మంది పేద ప్రజలు బలైపోతు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అక్రమాలను వెలికితీస్తున్న జోగి రమేష్ పై అక్రమ కేసులు బనాయించాలని కూటమి ప్రభుత్వం చూస్తుందని అన్నారు.

**నాడు ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ ను వీరప్పన్ అన్న వారే...నేడు వేదాలు వల్లిస్తున్నారు-మాధవి**

గతంలో ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ ను వీరప్పన్ అన్నవారే...నేడు వేదాలు వల్లించడం సిగ్గుచేటని వైసీపీ విభాగం జి.కొండూరు మండల మహిళా అధ్యక్షురాలు రాజాపు మాధవి అన్నారు.అప్పట్లో దేవినేని ఉమాను,అంకెం సురేష్ ను అరెస్టు చేయించినపుడు ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ ను వీరప్పన్ అని అనరాని మాటలు మాట్లాడి అదే ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ ను నేడు పొగడ్తలతో ముంచెత్తడాన్ని గుర్తు చేశారు. ఉన్నతమైన పదవిలో ఉన్న ఇందిరా ప్రియదర్శిని జోగి రమేష్ ని అసభ్యకరంగా మాట్లాడటం ఎంతవరకు కరెక్ట్ అన్నారు. జోగి రమేష్ కల్తీ మద్యం అమ్మించి సొమ్ము చేసుకోవాల్సిన అవసరం లేదన్నారు.నేడు ప్రతి ఊళ్లో బెల్ట్ షాపులు విచ్చలవిడిగా వెలిశాయని,బెల్ట్ షాపుల్లో కల్తీ మద్యం సేవించి పేదలు తమ కుటుంబాలను నాశనం చేసుకుంటున్నారని, చాలామంది ఆడపిల్లల తమ పసుపు కుంకాలు పోగొట్టుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి పరిపాలన విధానం ఎలా ఉందో ప్రజలు చూస్తూనే ఉన్నారని, ఈవీఎం ల ద్వారా గెలిచిన కూటమి ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. జోగి రమేష్ ని కించపరిచేలా దిగజారుడు మాటలు మాట్లాడితే సహించి లేదని హెచ్చరించారు.

**తప్పుని తప్పు అని చెబితే...అక్రమ కేసులు పెడతారా....?: - ఎంపీపీ లక్ష్మీ తిరుపతమ్మ**

కల్తీ మద్యానికి పేద ప్రజలు బలైపోతున్నారని తెలిసి కల్తీ మద్యాన్ని వెలికి తీసిన జోగి రమేష్ పై కూటమి ప్రభుత్వం అక్రమ కేసుల్లో ఇరికించాలని చూస్తుందని,తప్పుని తప్పు అని చెబితే...అక్రమ కేసులు పెడతారా....? అని జి.కొండూరు మండలం ఎంపీపీ వేములకొండ లక్ష్మీ తిరుపతమ్మ ప్రశ్నించారు.వైసీపీ నాయకులు ఏది మాట్లాడిన తప్పుగానే కనిపిస్తుందని, అవినీతి అక్రమాలపై మాట్లాడే వైసీపీ నాయకులను అరెస్టు చేయడం హేయమైన చర్య అని అన్నారు.జగన్ చరిష్మా ఏంటో అందరికీ తెలుసని, జగన్మోహన్ రెడ్డి ని అనే అర్హత రాష్ట్రంలో ఏ ఒక్కరికి లేదన్నారు. కరోనాతో ప్రపంచం అతలాకుతలం అవుతున్న సమయంలో ఏపీకి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన భరోసా అందరికీ తెలుసన్నారు.ముఖ్యమంత్రి గా ఉన్న సమయంలో పులి మీద స్వారీ చేస్తున్నాన ని తెలిసి కూడా పేదలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకొని అందరికీ సమానంగా సంక్షేమ పథకాలు అందజేసిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డి కే దక్కుతుందని కొనియాడారు. ఈ సమావేశంలో వైసీపీ జి.కొండూరు గ్రామ కన్వీనర్ వేములకొండ విష్ణు,కే డి సి సి బ్యాంక్ మాజీ వైస్ చైర్మన్ వేములకొండ రాంబాబు, వైస్ ఎంపీపీ పుప్పాల సుబ్బారావు, ఎన్టీఆర్ జిల్లా రైతు విభాగం కార్యవర్గ సభ్యులు పజ్జూరు తిరుపతిరావు,వైసీపీ విభాగం మండల రైతు కన్వీనర్ చెరుకూరి శ్రీనివాసరావు, ఈలప్రోలు నాగేశ్వరరావు (కవులూరు), మహమ్మద్ ముస్తఫా,గంగినేనిపాలెం గ్రామ సర్పంచ్ పిల్లి రామారావు, తెల్లదేవరపాడు గ్రామ సర్పంచ్ ఉమ్మడి ప్రసాద్, చెవుటూరుగ్రామ పార్టీ ప్రెసిడెంట్ వెంకటరెడ్డి, చెన్నూరు సుబ్బారావు ( కట్టుబడిపాలెం), పామర్తి అప్పారావు (కుంటముక్కల), కాగితాల అజయ్ కుమార్, ఈతాకుల జగదీష్, మందా నోవా, పచ్చిగోళ్ళ అబేద్నగో,మాధు నాగయ్య, మునగపాడు గ్రామ పార్టీ అధ్యక్షుడు మండల శేషయ్య, ప్రత్తిపాటి రాము, పజ్జూరు శ్రీకాంత్,మందా కాంతయ్య, మండల యాకోబు తదితర నాయకులు పాల్గొన్నారు.

## హెచ్‌డిఎఫ్‌సి ఖాతాదారులకు బంగారు అభరణలపై రుణాలు..



**గుడివాడ,అక్టోబరు 16 (వార్తాప్రభ) :** హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ ప్రజలకు మరింత చేరువ అయేందుకు బంగారంపై తక్కువ వడ్డీతో ఖాతాదారులకు రుణాలు అందిస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని గుడివాడ డివిజనల్ పోలీసు అధికారి (డిఎస్పీ) వి. ధీరజ్ వినీల్ అన్నారు. గురువారం స్థానిక సత్యనారాయణపురం -కిన్నెర కాంప్లెక్స్ లోని హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లో తక్కువ వడ్డీకి బంగారు అభరణాలపై రుణాలను అందించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న డిఎస్పీ ధీరజ్ జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడుతూ హెచ్‌డిఎఫ్‌సి -2 బ్యాంక్ వ్యాపార, ఇంటి, వాహనాల కొనుగోలుకు రుణాలను అందించడం జరిగిందన్నారు. నేటి నుండి బంగార వస్తువులపై తక్కువ ధరకు రుణాలు మంజూరు చేస్తుందని, వీటిని ఖాతాదారులు వినియోగించుకోవలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొడక్ట్ హెడ్ జె. కించిత్, బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ గుడ్లవల్లేటి మోహన్‌కుమార్, సిబ్బంది గొడవర్తి తేజ, ఖాతాదారులు పాల్గొన్నారు.

## నేడు ఐఎంఎ హాల్ లో మెగా రక్తదాన శిబిరం



**గుడివాడ,అక్టోబరు 16 (వార్తాప్రభ) :** ఈ నెల 17వ తేదీ ఐఎంఏ హాల్ లో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐ.ఎం.ఎ) గుడివాడ ఏ.పీ వాలంటరీ బ్లడ్ బ్యాంక్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించే మెగా రక్తదాన శిబిరం కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు జయప్రదం చేయాలని ఐఎంఏ గుడివాడ అధ్యక్షుడు మాగంటి శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. గురువారం ఉదయం గుడివాడ లీలామహల్ రోడ్డు లోని కార్యాలయంలో డాక్టర్ మాగంటి శ్రీనివాస్ మీడియాతో మాట్లాడుతూ గుడివాడ పట్టణంలో రక్త నిల్వలు పెంపొందించేందుకు ఐ ఎం ఎ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రక్తదాన శిబిరాన్ని స్వచ్ఛంద సంస్థలు, విద్యా సంస్థలు మరియు పట్టణ ప్రజలు జయప్రదం చేయాలని పేర్కొన్నారు.

## కెవిఆర్ కాలేజీలో ముగిసిన సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమం

-ట్రైనీ ఎస్ఐ ఉమామహేశ్వర రెడ్డి



**విస్సన్నపేట,అక్టోబరు 16 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో కె.వి.ఆర్ జూనియర్ అండ్ ఒకేషనల్ కాలేజీ నందు ట్రైనీ ఎస్ ఐ ఉమామహేశ్వర రెడ్డి కళాశాల విద్యార్థిని విద్యార్థులకు సైబర్ క్రైమ్ గురించి అవగాహన కల్పించారు. తెలియని ఫోన్ నెంబర్ల నుండి మీ అప్పులకు ప్రమాదం జరిగిందని కానీ కేసులు ఉన్నాయని కానీ మీరు అమౌంట్ చెల్లించాలి లేకుంటే శిక్ష తప్పదు వంటి మాటలతో ఫోన్లు వస్తే దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ కు వచ్చి సమాచారం తెలియజేస్తే ఎంక్వయిరీ చేసి వాస్తవాలు అందించటం జరుగుతోందన్నారు. అంతేకానీ గుర్తు తెలియని వారు మిమ్మల్ని భయభ్రాంతులను చేసి ఫలానా నెంబర్ కు ఫోన్ పే, గూగుల్ పే చేయండి అంటే నష్టపోవడం మీ వంతు అవుతుంది అన్నారు. ఇదే సమాచారాన్ని మీ పెద్దలకు కూడా ఇండ్ల వద్ద చేయవలసిందిగా ట్రైనీ ఎస్సై కోరారు. ఈ కార్యక్రమంలో కె.వి.ఆర్ జూనియర్ అండ్ ఒకేషనల్ కాలేజీ ప్రిన్సిపాల్ కె వెంకటేశ్వరరావు అలియాస్ కెవిఆర్ పాల్గొన్నారు.

## గన్నవరంలో రోజురోజుకు పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలు... పట్టించుకోని అధికారులు..

●రోజు మార్చి రోజు ఒక ప్రమాదం... ● ప్రమాదం జరిగితే ప్రాణం పోవాల్సిందే...



**గన్నవరం, అక్టోబరు 16 (వార్తాప్రభ) :** గన్నవరం పరిధిలో గడిచిన వారం రోజుల్లో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో సుమారు ఐదుగురు చనిపోగా, పలువురికి తీవ్ర గాయాలు పాలయ్యారు. ఎన్ హెచ్ - 16 జాతీయ రహదారి గన్నవరం పట్టణం నుండి వెళ్లడం అధిక ట్రాఫిక్. దీనితో నిత్యం చిన్న చితక.. పెద్ద స్థాయిలో ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. ఈ ప్రమాదల బారిన పడి ఎంతో మంది మృత్యువాత పడి, వారి కుటుంబాలు రోడ్డున పడిన సందర్భాలు లేకపోలేదు. కృష్ణాజిల్లా పరిధి బుడిమేరు కెనాల్ వద్ద మొదలవుతుంది. అక్కడ నుండి గన్నవరం విమానాశ్రయానికి సుమారు రెండు కిలోమీటర్లు దూరం ఉంటుంది. నిత్యం ఎయిర్ పోర్ట్ నుండి భారీ స్థాయిలో రాకపోకలు సాగుతున్నాయి. అక్కడ నుండి గన్నవరం ఇంకొక కిలోమీటర్, ఈ మూడు కిలోమీటర్లు పరిధిలో ప్రధాన యాక్సిడెంట్ పాయింట్స్ కేసరపల్లి బైపాస్ లోని సవారిగూడెం జంక్షన్, దుర్గాపురం అమ్మవారి టెంపుల్, హెచ్ సి ఎల్, చైతన్య పాయింట్, గన్నవరం బస్టాండు ఏరియాల్లో ఎక్కువ శాతం ప్రమాదాలు జరుగుతున్నాయి. కొన్ని పాయింట్లలో ట్రాఫిక్ సిబ్బంది ఉన్నప్పటికీ వారి నిర్లక్ష్యంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. కొన్ని చోట్ల సిబ్బంది లేక ప్రమాదాలు జరుగుతున్నాయి. దీనిపై అధికారులు ఎటువంటి చర్యలు చేపట్టకపోవడం... అదేమని అడిగితే సిబ్బంది కొరత...ఈ నెల 1వ తేదీ రాత్రి తొమ్మిది గంటలకు గన్నవరం గాంధీ బొమ్మ సెంటర్ లో తెల్లవారితే దసరా కారణంగా అధిక ట్రాఫిక్ సాగింది. ఆ సమయంలో ఒక్కసారె మూడు లారీలు, మూడు కార్లను డికొన్న సంఘటన కిలోమీటర్లు ట్రాఫిక్ జామ్ అయ్యింది. పాయింట్లో ఉండాల్సిన ట్రాఫిక్ సిబ్బంది లేకపోవడమే ఇందుకు కారణంగా చెప్పవచ్చు. ప్రమాదం జరిగిన 20 నిముషాలకు ట్రాఫిక్ సిబ్బంది వచ్చి ట్రాఫిక్ క్లియర్ చేసిన పరిస్థితి. నిన్న దుర్గాపురం వద్ద ఒక ప్రమాదం... నేడు గన్నవరం చైతన్య కటింగ్ వద్ద ఒక ప్రమాదం.. రెండు చోట్ల జరిగిన ప్రమాదాల్లో ఇద్దరు మృత్యువాత... అసలు డ్యూటీలో ఉన్న సిబ్బంది ఎందుకు నిలక్ష్యం వ్యవహరిస్తునట్లు..? అదేమంటే మాది పెద్ద వయస్సు ఎక్కువ సేపు నిలబడలేము ఇది కారణంగా చెప్పడం...ఇలా ఎంతమంది ప్రాణాలు బలైపోవాలి...?

## మెకానిక్‌కు మానవతా గుడివాడ వారీ ఆర్థిక సాయం..



**గుడివాడ,అక్టోబరు 16 (వార్తాప్రభ) :** గురువారం మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు సాయంత్రం ఈ వి ఆర్ హాస్పిటల్ లో యాక్సిడెంట్ లో కాలు దెబ్బతిని ఉన్న వ్యక్తికి రూ॥ 5000/- ఆర్థిక సహాయం అందించడం జరిగినది. జంగవరపు నాగేశ్వరరావు అనే ఇతడు మోటార్ మైక్ మెకానిక్ గా పనిచేస్తూ యాక్సిడెంట్లో కాలు విరిగినందువల్ల కాలు విరిగినందువల్ల మూడు ఆపరేషన్లో చేయవలసి వస్తుందని చెప్పడం జరిగినది. పేద వ్యక్తి అవ్వడం వలన ఆర్థిక సహాయం చేయడం జరిగినది మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ గుడివాడ ప్రెసిడెంట్ దండమూడి సీతారామస్వామి, సంస్థ చైర్మన్ పిన్నమనేని వేణుగోపాలరావు సెక్రటరీ నందమూరి పద్మజ, నాగేశ్వరశర్మ ఉమ్మడి కృష్ణాజిల్లా పర్యావరణ కమిటీ చైర్మన్ దండమూడి జయలక్ష్మి జాయింట్ సెక్రటరీ చలువాది వెంకట మోహన్ రావు వైస్ ప్రెసిడెంట్ గంటసాల రామకృష్ణ కోశాధికారి బి రాధాకృష్ణ తదితరులు పాల్గొని అందించడం జరిగినది. అతనికి ఆయుధారోగ్యైశ్వర్యాలు మరియు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# స్థలం కబ్జా...చట్టం ఎవరి చేతిలో కబంధహస్తం

● డబ్బు - రాజకీయ అండ ఉంటే చట్టం చుట్టం...? ● ఎస్సీ వర్గం వారైతే న్యాయం దూరమా...?

● తెలుగు నవగర్జన రాష్ట్ర అధ్యక్షుడు కాట్ర నాగబాబు





**కాకినాడ, అక్టోబరు 16 (వార్తాప్రభ) :** కాకినాడ రూరల్ సర్పవరం పరిధిలో మరోసారి న్యాయం కులం చూసుకుంటుందా? అనే ప్రశ్న సమాజాన్ని కుదిపేస్తోంది. సర్పవరం పోలీసు స్టేషన్ పరిధిలోని డీ-మార్టు సమీపంలో దశాబ్దాల నాటి పత్రాలతో కొనుగోలు చేసిన స్థలాన్ని కొందరు ప్రభావవంతులు నకిలీ డాక్యుమెంట్లతో కబ్జా చేశారని తెలుగు నవగర్జన రాష్ట్ర అధ్యక్షుడు కాట్రూ నాగబాబు తీవ్ర ఆరోపణలు చేశారు. గురువారం సర్పవరం పోలీసు స్టేషన్ వద్ద నాగబాబు మీడియా తో మాట్లాడుతూ 60 ఏళ్ల లింక్ డాక్యుమెంట్ కలిగిన స్థలాన్ని తన స్వాధీనంలోకి తీసుకున్న తర్వాత కొందరు దుర్మార్గులు నకిలీ పత్రాలు తయారు చేసి స్థలం ఆక్రమణకు దిగారని, దీని గురించి స్థానిక సర్పవరం పోలీసు స్టేషన్‌లో పిర్యాదు చేసినా స్పందన రాలేదన్నారు.మేము దళిత సామాజిక వర్గానికి చెందిన వాళ్లం కాబట్టి మా పిర్యాదును తేలికగా తీసేశారన్నారు. న్యాయం అడగగా మమ్మల్ని స్టేషన్‌లో కూర్చోబెట్టి, మా ముందే కబ్జాదారులతో కుమ్మక్కై ప్రహరీ గోడ కట్టించి వారినే ప్రోత్సహించారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటన కేవలం ఒక వ్యక్తి సమస్య కాదని ఇది చట్టం ముందు అందరికీ సమాన హక్కులు ఉన్నాయని రాజ్యాంగం చెప్పిన సిద్ధాంతానికి పరీక్ష. కానీ, డబ్బు %-% రాజకీయ అండ %-% సామాజిక స్థాయి ఉంటే చట్టం ఒకవైపు వంగిపోతుందా? అన్న ప్రశ్న మళ్లీ ముందుకొచ్చిందని నాగబాబు తెలిపారు., జాతీయ ఎస్సీ/ఎస్టీ కమిషన్ వద్ద పిర్యాదు చేసిన తరువాత కమిషన్ జిల్లా కలెక్టర్, ఎస్పీలకు నోటీసులు ఇచ్చి, కబ్జాదారులపై ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేయాలని ఆదేశించినా, పోలీసులు నిష్క్రియగా ఉన్నారన్నారు.జాతీయ సంస్థల ఆదేశాలను కూడా విస్మరించడం అంటే చట్టం కళ్లముందే చట్టం మృతి చెందుతోందన్నమాటని ఆయన వ్యాఖ్యానించారు.నేటి సమాజంలో ఉన్నత విద్య,ఉద్యోగం, టెక్నాలజీ అభివృద్ధి ఉన్నా, కులవివక్ష నీడ ఇంకా ఎందుకు వెంటాడుతోందని ఎస్సీ వర్గం వారైతే చట్టం ఆలస్యమవుతుందా అనే ప్రశ్న ప్రజాస్వామ్య విలువలకు సవాలు విసురుతోందని నాగ బాబు ఘాటుగా వ్యాఖ్యానించారు. వాస్తవంగా చట్టం బలవంతుడి కోసం కాదు, బలహీనుడి రక్షణ కోసం ఉండాలని. కానీ ఇక్కడ బలహీనుడే దోషిగా మారి, బలవంతుడు బాధితుడిగా మారే చిత్రాన్ని పోలీసులు గీస్తున్నారని ఆరోపణలు రావడం ఆందోళన కలిగిస్తోందన్నారు. ఈ నేపథ్యంలో, న్యాయం కోసం హైకోర్టును ఆశ్రయించనున్నట్లు కాట్రూ నాగబాబు తెలిపారు. “మా పిర్యాదును పోలీసులు నిర్లక్ష్యం చేసినా, న్యాయం కోసం పోరాటం ఆపం. ఇది ఒక్క స్థల సమస్య కాదు ఎ ఇది మా గౌరవం, రాజ్యాంగ హక్కుల కోసం పోరాటం” అని ఆయన స్పష్టం చేశారు. సమాజం ఎప్పుడు న్యాయం కులం, డబ్బు, ప్రభావం లేకుండా చూడగలుగుతుంది? ఇదే ప్రశ్నకు సమాధానం దొరికే వరకు, ఇలాంటి ఘటనలు చట్టం నమ్మకాన్ని దెబ్బతీయడం ఆగదని తమకు న్యాయం జరిగే వరకు పోరాటం సాగిస్తూ ఉంటామని తెలిపారు.

## నాకు నా కూతురికి న్యాయం చేయండి



**తిరువూరు,అక్టోబరు 16 (వార్తాప్రభ) :** తిరువూరు పట్టణానికి చెందిన కందిబండ ధనలక్ష్మి అనే వృద్ధురాలు ఆవేదనతనని,తన భర్త కందిబండ వెంకట సీతారామరావు(లేటు)ని కొడుకులు చూడకపోవడంతో తన కూతురు చూస్తుందని తన భర్త సీతారామరావు చనిపోవడానికి ముందు ఆరోగ్యం బాగోలేకపోతే కొడుకులు పట్టించకపోవడంతో నా కూతురే అన్ని ఖర్చులు పెట్టుకుందినాకు ఆరోగ్యం బాగలేనప్పుడు కూతురే చూపించిందిమాకు ఉన్న అప్పును కూడా కూతురే తీర్చిందినా కొడుకులకు ఆస్తి పంపకం ఎప్పుడో చేసాము.మాకు ఉన్న ఈ ఇల్లు మమ్మల్ని చూస్తున్న మా అప్పులు తీర్చిన నా కుతూరుకు ఎప్పుడో వీలునామా రాసిచ్చాము. ఇప్పుడు నా కూతురు,మేము ఉండటానికి ఇల్లు బాగుచేపిస్తుంటే కావాలని నా కొడుకు,మనవడు అడ్డుపడుతు న్నారు నా భర్త చనిపోయినప్పుడు కనీసం తలకొరుగు కూడా నా కొడుకు పెట్టలేదు,కనీసం నాకు ఒక ముద్ద అన్నం కూడా పెట్టలేదు.ఇప్పుడు నేను ఎప్పుడో నా కూతురుకు రాసిన ఇంటి విషియంలో అడ్డుపడుతున్నారునేను ఉన్న లేకున్నా ఈ ఇల్లు నాకు వచ్చే ఏ ఆస్థి అయిన నా కూతురుకె చెందుతుంది అంటున్న వృద్ధురాలునాకు నా కూతురుకు న్యాయం చేయాలని కోరుతున్నాము

## సర్పంచ్ ఇంట విషాదఛాయలు



**విస్సన్నపేట,అక్టోబరు 16 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో గ్రామ సర్పంచ్ సాదుపాటి నాగమల్లేశ్వరి కోటేశ్వరరావు అత్త నాగేంద్రమ్మ మరణించడంతో సర్పంచ్ ఇంట విషాదఛాయలు అలుముకున్నాయి. సర్పంచి కుటుంబాన్ని పలు రాజకీయ పార్టీల నాయకులు పరామర్శించారు.

## ఉపాధ్యాయులకు సన్మానం



**పెడన,అక్టోబరు 16 (వార్తాప్రభ) :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పల్లె పాలెం నందు సుదీర్ఘ కాలం పాటు పనిచేసి బదిలీపై ఇతర పాఠశాలలకు వెళుతున్న సోషల్ ఉపాధ్యాయుడు మారగాని యేసుబాబు, ఎన్ ఎస్ ఉపాధ్యాయురాలు జల్లా రాజ్య లక్ష్మీ, హిందీ ఉపాధ్యాయురాలు గరికపాటి రాజ్య లక్ష్మీ లకు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఎం ఈ వో 2 ప్రసాదరావు, హెచ్ ఎం ప్రసాదు సీనియర్ ఉపాధ్యాయులు కొప్పినీడి సూర్య ప్రకాష్,ఏసుపాదం విజయ్ కుమార్ తదితరులు వారి సేవలను ప్రశంసించారు. ఈ కార్య క్రమంలో ఉపాధ్యాయులు మురళీ కృష్ణ రేఖ జ్యోతి త్రివేణి విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎంపీ ఎమ్మెల్యే ఆఫీస్ లను ఉద్దేశించి నేను ఏమీ అనలేదు - డాక్టర్ ఎన్ టి వెంకటేశ్వరరావు



**విస్సన్నపేట,అక్టోబరు 16 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ పరిపాలన బాగానే ఉన్నదని తాను బుధవారం మీడియా సమావేశంలో ఎంపీ ఎమ్మెల్యే కార్యాలయాలకు సంబంధించి తానేమి విమర్శించలేదు అని డాక్టర్ ఎన్ టి వెంకటేశ్వరరావు చెప్పారు. బుధవారం సాయం త్రం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ పేరుతో తన దగ్గరకు వచ్చిన వాళ్ళు తన వద్ద నుండి కోట్ల రూపాయల దోచుకున్నారని ప్రతిసారి తానే మోసపోయానని 74 సంవ త్సరాల వయస్సు కలిగిన తాను రాజకీయాల కన్నా తన ఆరోగ్యం ముఖ్యమని గుర్తించానని అదే విధంగా మిగిలి ఉన్న ఆస్తిని నా వద్ద నుండి నాశనం కాకుండా జీవితంలో మళ్ళీ మోసపోకుండా ఉండేందుకు తెలుగుదేశం పార్టీ పేరుతో చెదలు, చీడ వంటి వాళ్ళు నన్ను పట్టకుండా దూరంగా ఉండే లక్ష్యంగా నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలియజేశారు

## రవాణా శాఖ, గుడివాడ వారి ఆధ్వర్యంలో జీఎస్టీ పై అవగాహన సదస్సు -ర్యాలీ

-ఏపీలో జీఎస్టీ తగ్గింపు.. వాహనాల కొనుగోళ్లు పెరిగాయి..





**గుడివాడ,అక్టోబరు 16 (వార్తాప్రభ) :** స్థానిక ఆటో నగర్ లో జీఎస్టీ పై అవగాహన సదస్సు నిర్వహించిన రోడ్లు ట్రాన్స్‌పోర్ట్ రవాణా శాఖ మరియు జీఎస్టి అధికారులు.. వివిధ లారీ వర్కర్స్ యూనియన్ మరియు ట్రాక్టర్స్ ఆటో వర్కర్స్ యూనియన్ వారికి జీఎస్టీ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న గుడివాడ రోడ్డు రవాణా శాఖ ఇన్స్పెక్టర్ సంగీతరావు, కమర్షియల్ టాక్స్ అధికారిణి సునీత లు మాట్లాడుతూ తగ్గిన జీఎస్టి ధరల గురించి పలు రకాల విషయాలపై అవగాహన కల్పించారు. అలాగే ఈ కార్యక్రమంలో జీఎస్టీ అధికారులు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లారీ అసోసియేషన్ ప్రెసిడెంట్లు అసోసియేషన్ ఆటో అసోసియేషన్ నాయకులు డ్రైవర్లు ఓనర్స్ పాల్గొని ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ సాధించిన డీకన్ స్ట్రక్ట్

- డెర్మటాలజిస్ట్ లతో కలిసి 'ది లాంగెస్ట్ స్కిన్‌కేర్ లైవ్ స్ట్రీమ్' చేసి గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ సృష్టించిన డీకన్ స్ట్రక్ట్





**విజయవాడ,అక్టోబరు 16 (వార్తాప్రభ) :** హైలీ ఎఫెక్టివ్, యెట్ జెంటిల్' ఫిలాసఫీ గా ప్రముఖ చర్మ సంరక్షణా సంస్థ డీకన్‌స్ట్రక్ట్ స్కిన్‌కేర్ అధికారికంగా గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ టైటిల్‌ను బద్దలు కొట్టింది. ఈ మేరకు గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ సీనియర్ అడ్జుడికేటర్ స్వాప్నిల్ దంగారికర్ చేతుల మీదుగా డీకన్‌స్ట్రక్ట్ స్కిన్‌కేర్ వ్యవస్థాపకురాలు మాలిని అడపురెడ్డి సర్టిఫికెట్ అందుకున్నారు. ఈ సందర్భంగా మాలిని మాట్లాడుతూ 24 గంటల డెర్మథాన్ ద్వారా 'ది లాంగెస్ట్ స్కిన్‌కేర్ లైవ్‌స్ట్రీమ్' కోసం కొత్త టైటిల్ ను సెట్ చేసిందని చెప్పారు. మారథాన్ యూట్యూబ్ లైవ్ సెషన్ లో 24 మంది చర్మవ్యాధి నిపుణులు పాల్గొన్నారని, దేశవ్యాప్తంగా 30,000 మంది పాల్గొన్నారన్నారు. ఈ లాంగ్ మారథాన్ 500,000 కంటే ఎక్కువ రియల్ టైమ్ ఇంటరాక్షన్‌లను సృష్టించిందని, వీటిలో 200,000 చర్మ సంరక్షణ ప్రశ్నలు ఉన్నాయి. 10,000 మందికి ప్రత్యక్షంగా సమాధానాలు ఇవ్వబడ్డాయన్నారు. 24 గంటల ప్రత్యక్ష ప్రసారం విజయవంతంగా పూర్తయిన తర్వాత ఈ రికార్డును గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ (టీఎం) అధికారికంగా గుర్తించిందన్నారు. దేశవ్యాప్తంగా ఉన్నటువంటి చర్మ సంరక్షణ నిపుణులు 24 గంటల పాటు, డాక్టర్ అనుప్రియ గోయెల్, డాక్టర్ నేహా సోలంకి, డాక్టర్ ఆదిత్య వాలింగ్కర్, డాక్టర్ రాధిక త్రివేది, డాక్టర్ దేవేంద్ర, డాక్టర్ రాశి సోని మరియు డాక్టర్ విదేహి వంటి వారు మొటిమలు, పిగ్మెంటేషన్, సన్ ప్రొటెక్షన్, పదార్థాలపై అవగాహన మరియు బిగినర్స్ రొటీన్ బిల్డింగ్ వంటి విస్తృత శ్రేణి చర్మ సంరక్షణ సమస్యలను పరిష్కరించారన్నారు. వీక్షకులు యూట్యూబ్ లైవ్ చాట్ ద్వారా రియల్ టైమ్ లో నిపుణులతో సంభాషించారన్నారు. "గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ టీఎం టైటిల్ కారణంగానే కాకుండా, దేశవ్యాప్తంగా తాము చూసిన అపూర్వమైన భాగస్వామ్యం కారణంగా డెర్మథాన్ ఒక అద్భుతమైన విజయంగా భావించవచ్చు అన్నారు. డెర్మటాలజిస్ట్ లు కష్టమైన స్కిన్ కేర్ ను ప్రతీ ఒక్కరికీ అర్థమయ్యేలా మరియు ఆచరణీయంగా మార్చడంలో కీలక పాత్ర పోషించారని, ఈ నిపుణులు తమకున్న పరిజ్ఞానంతో రోజువారీ సమస్యలు, వారికున్న సందేహాలను నివృత్తి చేశారన్నారు.

# ఘనంగా అద్వితీయ,ఆత్మీయ నేత బోనబోయిన జన్మదిన వేడుకలు

–శుభాకాంక్షలు తెలిపిన యాదవ మహా సంఘ నాయకులు,అభిమానులు

**గుంటూరు, అక్టోబరు 16 (వార్తాప్రభ) :** జాతీయ యాదవ మహా సంఘ నాయకులు, రాష్ట్ర జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి, గుంటూరు అర్బన్ బ్యాంక్ చైర్మన్ బోనబోయిన శ్రీనివాస్ యాదవ్ జన్మదిన వేడుక ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా శ్రీ వేణుతల కాటంరాజు గంగాభవాని దేవస్థానం కమిటీ వారితో అఖిల భారత యాదవ మహా సంఘం నాయకులు , వివిధ రంగాల ప్రముఖులు, అభిమానులు జన్మ దిన శుభాకాంక్షలు తెలిపారు. బోనబోయినకు భవిష్యత్తులో ఉజ్వల భవిష్యత్తును ప్రసాదించాలని భగవంతుని ప్రార్థిస్తూ కాటంరాజు గంగమ్మ తల్లి ఆశీస్సులు ఉండాలని కోరుకుంటూ ఆలయ కమిటీ చైర్మన్ గుమ్మా గంగరాజు యాదవ్ ఆలయ ముఖ్య బాధ్యులు పి ఎల్ పి యాదవ్, అఖిలభారత యాదవ్ మహా సంఘం ఆంధ్రప్రదేశ్ శాఖ అధ్యక్షులు ఉప్పుటూరి పేరయ్య యాదవ్, కాటంరాజు దేవస్థాన కమిటీ ఉపాధ్యక్షులు అల్లంరాజు శ్రీనివాస్ యాదవ్, మరియు ఒంటేరు నాగేశ్వరరావు యాదవ్, శ్రీనివాస్ యాదవ్, న్యాయవాది పిన్నిక నాగార్జున ప్రసాద్ యాదవ్, నాగం రామకృష్ణ యాదవ్, శ్యామ్ విలియమ్స్ అందరూ దుశ్శాలువాలతో, పూలమాలతో ఘనంగా సత్కరించారు. రాష్ట్రంలో ఉన్నటువంటి యాదవులలో ఉన్నతమైనటువంటి




గుణగణాలు కలిగి ఉండి యాదవ సామాజిక వర్గం అభివృద్ధికి ఎల్లవేళలా తన వంతు సహాయ సహకారాలు అందిస్తున్నటువంటి బోనబోయిన ఇలాంటి జన్మదినాలు మరెన్నో చేసుకోవాలని రాష్ట్ర రాజకీయాలలో ప్రముఖ స్థానంలో కీలకమైన పదవి అలంకరించాలని మార్కాపురం డివిజన్ నుంచి హాజరైనటువంటి యాదవ సంఘం ఆకాంక్షించారు

# పోషకాహారం లోపంతోనే అనారోగ్య సమస్యలు

- ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ పిడి రుక్సానా బేగం
- వెల్వడంలో 8వ రాష్ట్రీయ పోషణ మానోత్సవాల కార్యక్రమానికి హాజరైన ప్రాజెక్ట్ డైరెక్టర్
- సిడిపివో పుష్పలత ఆధ్వర్యంలో గర్భిణీ లకు సీమంతాలు







**మైలవరం,అక్టోబరు 16 (వార్తాప్రభ) :** పోషకాహారం లోపంతోనే అనారోగ్య సమస్యలు వస్తాయని మహిళా స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ రుక్సానా బేగం అన్నారు. సెప్టెంబర్ 17వ తేదీ నుంచి అక్టోబర్ 16వ తేదీ వరకు జరుగుతున్న 8 రాష్ట్రీయ పోషణ మాసోత్సవాల కార్యక్రమంలో భాగంగా ఎన్టీఆర్ జిల్లా,మైలవరం మండలం,వెల్వడం గ్రామంలో గురువారం పోషణ మాసోత్సవాల కార్యక్రమాన్ని ఐసిడిఎస్ మైలవరం ప్రాజెక్టు సిడిపిఓ కె.పుష్పలత ఆధ్వర్యంలో, సూపర్వైజర్ డి.జోజి కటాక్షం పర్యవేక్షణలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రాజెక్టు డైరెక్టర్ రుక్సానా బేగం పోషకాహారం లోపం వల్ల కలిగే అనర్థాల గురించి తల్లులకు, గర్భిణీలకు అవగాహన కల్పించారు.పోషకాహార లోపం, రక్తహీనతను నివారించడం, ఆరోగ్య కరమైన జీవనశైలి,స్థూలకాయం నివారణ, చక్కెర, నూనెల వినియోగాన్ని నియంత్రించడం ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్ల గురించి వివరించారు.ముఖ్యంగా సమతుల పోషకాహార లోపం చిన్నారులకు శాపంగా మారుతోందని అన్నారు. పోషకాలు సమృద్ధిగా ఉండే ఆకు కూరలు, కూరగాయలు, చిరుధాన్యాల ప్రాధాన్యతను విస్మరించి ఫాస్టుఫుడ్ వైపు పరుగులు తీస్తుండటంతో రక్తహీనత తదితర అనారోగ్య సమస్యలు వెంటాడుతున్నాయని పేర్కొన్నారు. సిడిపిఓ పుష్పలత జంక్ ఫుడ్ వల్ల కలిగే అనర్థాలు గురించి వివరించారు. సూపర్వైజర్ జ్యోతి కటాక్షం ఆరోగ్యకరమైన ఆహారం గురించి తెలియజేశారు. విజయవాహిని చారిటబుల్ ఫౌండేషన్ ప్రోగ్రాం అసోసియేట్ సిహెచ్ దివ్య స్థూలకాయం వల్ల వచ్చే అనర్థాలు ఆహారపు అలవాట్లు గురించి తెలియజేశారు. అనంతరం గర్భిణీలకు సీమంతాలు ఘనంగా జరిపించారు.అలాగే మహిళలకు వంటల పోటీ లు నిర్వహించి బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయం సిబ్బంది, ఏఎన్ఎం లు,ఎం ఎస్ కె లు,అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర సార్వత్రిక బీసీ బంద్ ను ప్రతి బీసీ బలపరచాలి..

–బి. సి.నేత భేరి రామచందర్ యాదవ్



**హైదరాబాద్,అక్టోబరు 16 (వార్తాప్రభ) :** బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్ర సార్వత్రిక బిసి బందుకు ప్రతి బీసీ సంపూర్ణ మద్దతు తెలియజేయాలని తెలంగాణ రాష్ట్ర బీసీ కులాలకు బీసీ సంఘాలకు మరియు ఎస్సీ ఎస్టీ మైనార్టీ సోదరులకు సోదరిమణులకు తెలంగాణ రాష్ట్ర ఐక్యవేదిక అధ్యక్షులు భేరి రామచంద్ర యాదవ్ మరియు బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ లు పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీ సంఘాలు, బిసి కులాల్లో నీ సంఘాలు మరియు బిసి ప్రజానీకం ఎస్సీ ఎస్టీ మైనార్టీస్ ప్రజానీకం ప్రత్యక్షంగా పాల్గొని సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. కాంగ్రెస్, బిజెపి, టిఆర్ఎస్ మిగతా పార్టీలు బంద్ కు పూర్తి మద్దతు తెలిపారన్నారు. బహుజన మిత్రులు,ఎస్సీ, ఎస్టీ మైనార్టీ కూడా వెనుకబడిన కులాలే... మీరందరూ కూడా బంద్ కు పూర్తి మద్దతు తెలియజేస్తూ సంపూర్ణంగా విజయవంతం చేయాలని భేరి కోరారు. అగ్రవర్ణకుల పేదలారా మీకు మాలాగే అన్యాయం జరిగింది... మీకు రిజర్వేషన్లు ఉంటుయి.మీరు పేదలు మాకు పూర్తి మద్దతు తెలియజేస్తూ న్యాయపోరాటంలో భాగం కావాలని పిలుపునిస్తున్నా అన్నారు.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పూర్తి మద్దతు తెలియజేస్తూ బందులో పాల్గొని విజయవంతం చేయాలని బేరి రామచంద్ర యాదవ్, మరియు తెలంగాణ రాష్ట్ర బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్, బర్క కృష్ణ, వికారాబాద్ జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు యాదగిరి యాదవ్, శేరిలింగంపల్లి యాదవ సంఘం ఉపాధ్యక్షులు అందేలా సత్యనారాయణ యాదవ్, రాజు గౌడ్, పద్మశాలి కిషోర్, నాయి బ్రాహ్మణ సంఘం అశోక్, రజక సంఘం విష్ణు, వటరాజుల సంఘం రాజేష్ లు, పిలుపునివ్వడం జరిగింది.

# శృతి మించుతోన్న కూటమి సర్కార్ అరాచకాలు

- కల్తీ మద్యం కుంభకోణం పై డైవర్షన్ పాలిటిక్స్..
- సాక్షి పై కేసులు పత్రికా స్వేచ్ఛపై దాడి..
- గంగాధర నెల్లూరు ఎమ్మెల్యే థామస్ వ్యాఖ్యలు హేయం..
- జమ్మలమడక నాగమణి



**కాకినాడ,అక్టోబరు 16 (వార్తాప్రభ) :** దేశం మొత్తం మన రాష్ట్రం వైపు చూసేలా సంక్షేమ పాలన అందించిన ఘనత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు ఆ పార్టీ మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జమ్మలమడక నాగమణి.. గురువారం ఆమె రాష్ట్రంలో జరుగుతున్న ఆరాచక పాలనపై పత్రికా ప్రకటన విడుదల చేసారు.. పరిపాలన, సంక్షేమంలో ఎవరైనా జగన్మోహన్ రెడ్డిని అనుసరించాల్సిందేనని స్పష్టం చేసారు.. మద్యం అమ్మకాల్లో అనుసరించిన క్యూఆర్ కోడ్ స్కానింగ్ విధానాన్ని అప్పట్లో వైసిపి ప్రభుత్వం తొలిసారిగా అమల్లోకి తీసుకువచ్చిన విషయాన్ని నాగమణి గుర్తు చేస్తూ.. నేడు కూటమి ప్రభుత్వం అదే విధానాన్ని అవలంభిస్తుందన్నారు.. ఆరాచక పాలన సాగిస్తోన్న కూటమి ప్రభుత్వంపై నిజాలు నిక్కచ్చిగా ప్రచురిస్తోన్న సాక్షి దినపత్రికపై పోలీసులు వ్యవహరిస్తోన్న తీరు దుర్మార్గమన్నారు .. ప్రజాకంటక పాలనను నిలదీస్తున్న సాక్షి మీడియాపై ప్రభుత్వం అణచివేత ధోరణి అవలంభిస్తూ కక్షపూరితంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు.. విజయవాడ, నెల్లూరు సాక్షి కార్యాలయాలకు వెళ్లిన పోలీసులు అలజడి సృష్టించి ఆందోళన కలిగించారని పేర్కొన్నారు.. వాస్తవ పరిస్థితులను ప్రజలకు చేరవేస్తున్న సాక్షిపై జులుం ప్రదర్శిస్తూ పైశాచిక ఆనందాన్ని చంద్రబాబు ప్రభుత్వం పొందుతోంద న్నారు.. విశాఖపట్నంలో గూగుల్ ఏఐ సెంటర్ ను ప్రారంభించి అదేదో సాధించినట్టు జబ్బలు చరుచుకుంటున్నారన్న నాగమణి.. అదే విశాఖ నగరంలో వైసిపి ప్రభుత్వం హయాంలో జగన్మోహన్ రెడ్డి అడుగులు పడిన విషయం గుర్తు చేసారు.. విశాఖ కేంద్రంలో గతంలో గౌతం అదాని సంస్థతో జరిగిన ఒప్పందం పూర్తిగా కార్యరూపం దాల్చేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమా ండ్ చేసారు.. రాష్ట్రంలో మహిళల పట్ల అనుచితంగా ప్రవర్తించడం పరిపాటిగా మారిందని నాగమణి ఆగ్రహం వ్యక్తం చేసారు.. గంగాధర నెల్లూరు వైసీపీ సమన్వయకర్త కృపాలక్ష్మీపై ఎమ్మెల్యే థామస్ చేసిన వ్యాఖ్యలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.. మహిళల పట్ల ఎలా ప్రవర్తించాలో మా అధినేత జగన్ ను చూసి నేర్చుకోవాలని హితవు పలికారు.. నకిలీ మద్యం కుంభకోణంలో పీకల్లోతూ కష్టాల్లో మునిగి ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్ కు తెరతీసి ఇటువంటి చవకబారు పనులు చేస్తోందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నాగమణి ఆగ్రహం వ్యక్తం చేసారు..

# పెడన పట్టణ ఆర్యవైశ్య సంఘం కార్యవర్గ సభ్యులు రాజా కుటుంబానికి అండగా ఉంటాం... డా. కొల్లూరి చిన్నా



**పెడన,అక్టోబరు 16 (వార్తాప్రభ) :** పట్టణ ఆర్యవైశ్య సంఘం కార్యవర్గ సభ్యుడు చీతిరాల రాజేశ్వర రావు (రాజా) ఆకస్మిక మృతికి చింతిస్తూ అఖిల భారత ఆర్యవైశ్యుల పరిరక్షణ సమితి (ఆప్స్) వ్యవస్థాపకులు పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు డా. కొల్లూరి సత్యనారాయణ (చిన్నా) రాజా మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తపరిచారు. నిరుపేద రాజా కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు డా. కొల్లూరి. ఈ సందర్భంగా అంతిమయాత్రకు ఏర్పాటు చేసిన పాడి మోసి అంత్యక్రియల కార్యక్రమంలో పాల్గొన్న వారిలో ఆప్స్ వ్యవస్థాపకులు డా. కొల్లూరి ఆర్యవైశ్య సంఘం గౌరవ సలహాదారులు జూపూడి నాని ప్రధాన కార్యదర్శి కే టి మురళీకృష్ణ ఉపాధ్యక్షులు చిట్టూరి పశుపతినాథ్ బాబు ఉత్సవముల కమిటీ కన్వీనర్ కొల్లూరి రాధాకృష్ణ గుప్తా పట్టణ వర్తక వాణిజ్యమండలి అధ్యక్షులు బొలిశెట్టి బాలరాజు ఆర్యవైశ్య సంఘం సభ్యులు గోకవరపు సుబ్రహ్మణ్యం కొమ్మూరి నారాయణ మాదాల వెంకటేశ్వరరావు కొల్లూరి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# కృత్తివెన్ను టీడీపీ అధ్యక్షులుగా నాగిడి, కార్యదర్శిగా కొండల రావు





**పెడన,అక్టోబరు 16 (వార్తాప్రభ) :** కృత్తివెన్ను మండల టీడీపీ అధ్యక్షులుగా ఎవరు ఊహించని రీతిలో అంచనాలు బద్దలు కొడుతూ సంచలనాలు నమోదు చేస్తూ పల్లెపాలెం గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త నాగిడి చెన్న కేశవరావు ను టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస రావు నియమించారు. అలాగే టీడీపీ మండల కార్యదర్శిగా చిన్న గొల్ల పాలెం కు చెందిన యాదం రెడ్డి కొండల రావు ను పల్లా శ్రీనివాస రావు నియమించారు. వొడుగు తులసి రావు ఎ ఏం సి చైర్మన్ అవ్వడంతో కాళీ అయిన మండల టీడీపీ అధ్యక్షా స్థానాన్ని యిప్పటి వరకు ఎవరు కొత్త అధ్యక్షులు అనే సస్పెన్స్ వెంటాడింది అనేక పేర్లు కూడా వినిపించాయి. అందరి అంచనాలను తల్లకిందులు చేస్తూ అధ్యక్షులుగా నాగిడి చెన్న కేశవ రావు, కార్యదర్శి గా యాదంరెడ్డి కొండ రావు ఎన్నిక అయ్యి టీడీపీలో కష్టపడి పనిచేస్తే అందరికి గుర్తింపు వస్తుందని నిరూపించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ 2029 ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని, పార్టీని గ్రౌండ్ లెవెల్లో బలోపేతం చేస్తామని తెలిపారు. తమను నమ్మి ఇంతటి బాధ్యత అందించిన శాసన సభ్యులు కాగిత కృష్ణా ప్రసాద్ కు, ఏపీ ఆర్టీసీ చైర్మన్ కొనాకళ్ళ నారాయణ కు, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు.....

# సిపిఐ ఎమ్ ఎల్ లిబరేషన్ పార్టీ 9 వ రాష్ట్ర మహాసభలు



**హనుమాన్ జంక్షన్,అక్టోబరు 16 (వార్తాప్రభ) :** సిపిఐ ఎమ్ ఎల్ లిబరేషన్ పార్టీ 9 వ రాష్ట్ర మహాసభలు డిసెంబర్ 6 ,7 తేదీలలో కడపలో,జిల్లా మొదటి మహాసభ నూజివీడులో జరుగుతాయని, మహాసభలను జయప్రదం చేయవలసిందిగా, ఆర్థిక సహకారం అందించవలసినదిగా పార్టీ జిల్లా కమిటీ సభ్యులు చాట్ల బాబురావు అధ్యక్షతన కరపత్రాల పంచుతూ హనుమాన్ జంక్షన్ లో ప్రచార కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ ఐ సి సి టి యు జిల్లా కార్యదర్శి వేముల బక్కయ్య మాట్లాడుతూ సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ గవాయ్ పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని వారిపై వెంటనే చర్యలు చేపట్టాలని అన్నారు. మతోన్మాద ఫాసిస్ట్ శక్తులను బీహార్ ఎన్నికలలో ఓడించాలని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ కాలేజీ లను పి పి పి విధానాన్ని రద్దు చేయాలని,మెడికల్ కాలేజీలు ప్రైవేటుపరం చేయడా న్ని తప్పు పట్టారు. ఉపాధ్యాయుల న్యాయమైన కోరికలు వారి యొక్క డిమాండ్లు వెంటనే పరిష్కరించాలని కోరారు. నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలని,13 గంటల పని విధానాన్ని ఉపసంహరించుకోవాలని కోరారు. మిడ్ డే మిల్,శానిటేషన్, నైట్ వాచ్మెన్, ఆశ ,అంగన్వాడి ,పంచాయతీ పారిశుద్ధ కార్మికుల అందరిని రెగ్యులర్ చేయాలని, కనీసం సౌకర్యాలు కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ 75000 జీవో ఇవ్వాలని ,రిటైర్మెంట్ వయస్సు 62 సంవత్సరాలు చేయాలని ,దహన సంస్కారాలకు 20 వేల రూపాయలు ఇవ్వాలని, యూనిఫాం, బూట్లు ,గ్లౌజులు , లాఠీలు,టార్చర్ ఉచితంగా ఇవ్వాలని, వేతనం 41 వేల రూపాయలు ఇవ్వాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు బిల్లులు పెంచాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు చాట్ల బాబురావు,పల్లి పాము భవాని, కలపాల వెంకటేశ్వరరావు, చాట్ల స్టాలిన్,అడిమెల్లి వెంకటేశ్వరరావు, భూతం మారయ్య, పరికల కళావతి తదితరులు పాల్గొన్నారు.



హైదరాబాద్, జూబ్లీహిల్స్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి వల్లాల నవీన్ యాదవ్ గెలుపును ఆకాంక్షిస్తూ అభినందనలు తెలిపిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర యాదవ నేత పెద్దిబోయిన శ్రీనివాస్ యాదవ్, సూర్య యాదవ్ తదితరులు

–హైదరాబాద్,అక్టోబరు 16 (వార్తాప్రభ) :

# అబాకస్ మ్యాథ్స్ టాలెంట్ టెస్ట్ విజేతలుగా కొమ్మారెడ్డి విద్యార్థులు



**పెడన,అక్టోబరు 16 (వార్తాప్రభ) :** కొమ్మారెడ్డి పాఠశాలలో మెమోరీ మాథ్స్ అకాడమి, హైదరాబాద్ వారు 1 నుండి 5 తరగతుల విద్యార్థులకు బుధవారం నిర్వహించిన అబాకస్ మ్యాథ్స్ టాలెంట్ టెస్ట్ పోటీలలో విజేతలుగా నిలిచిన 62 మంది విద్యార్థులకు వారి వారి తరగతులలోని సెక్షన్ల వారీగా ప్రథమ ద్వితీయ బహుమతులను గురువారము స్కూల్ డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ అందించారు. ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ మాట్లాడుతూ అబాకస్ ట్రైనింగ్ విద్యార్థులకు మ్యాథ్స్ ను సులువుగా నేర్చుకోవడానికి ఉపయోగపడడమే కాకుండా గణితం పట్ల భయాన్ని పోగొట్టి విద్యార్థులకు గణితం పై ఆసక్తిని పెంచడానికి ఉపయోగపడుతుందని తెలియజేశారు. విజేతలను స్కూల్ డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ స్కూల్ సెక్రెటరీ కరెస్పాండెంట్ కె. యస్. వి. జి. శోభ యంగ్ డైరెక్టర్ కొమ్మారెడ్డి చైతన్య వైస్ ప్రిన్సిపాల్ కొమ్మారెడ్డి హరణి స్కూల్ హెచ్ ఎం. ఎన్. శ్రీనివాసరావు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, పలువురు తల్లిదండ్రులు విద్యార్థులు అభినందించారు..

# నిరుపేదలకు బియ్యం ప్యాకెట్ల పంపిణీ



**కోడూరు, అక్టోబరు 16 (వార్తాప్రభ) :** దివిసీమ గాంధీ, దివంగత నేత మండలి వెంకట కృష్ణారావు శత జయంతి ఉత్సవాలలో భాగంగా జనసేన జిల్లా కార్యదర్శి కొండవీటి సునీత ఆధ్వర్యంలో కోడూరులో నిరు పేదలకు బియ్యం ప్యాకెట్ల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రామ్ విచ్చేసారు. ముందుగా కోడూరు ప్రధాన సెంటర్లోని కృష్ణారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం 60 మంది ఎస్సీ ఎస్టీ మహిళలకు 5 కేజీల బియ్యం ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో జనసేన,టిడిపి నేతలు పాల్గొన్నారు.

# చికెన్ వ్యాపారం లో అక్రమాలకు చెక్

-ఇక పై చికెన్ షాపులకు లైసెన్సు లు



**పెనుగంచిప్రోలు, అక్టోబరు 16 (వార్తాప్రభ) :** ఇక పై చికెన్ షాపులకు లైసెన్సు లు తప్పని సరి అని రాష్ట్ర మాంసాభివృధ్ధి సంస్థ నిర్ణయించింది. చికెన్ వ్యాపారం లో అక్రమాలను అరికట్టెందుకు షాపులకు కొత్తగా లైసెన్సు విధానం తీసుకు వస్తున్నట్లు సంస్థ నిర్ణయం ప్రకటించింది, కోడి ఏ పామ్ నుంచి వచ్చింది, దుకాణ దారుడు ఎవరికీ అమ్మాడు, అనే అంశాలను ట్రాక్ చేసే వ్యవస్థను తీసుకురానుంది.గుర్తింపు పొందే షాపుల నుండి హోటల్స్ ను చికెన్ కోనేలా పోత్సహించడం,స్టెరాయిడ్లు వాడిన కోళ్ల అమ్మకాలను నియంత్రించడంపై ద్రుష్టి పెట్టనుందని రాష్ట్ర మాంసాభి వృధి సంస్థ నిర్ణయించడం జరిగింది...

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188